Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 330 పేజీలు 8 వెల : 5 శనివారం 30 మే 2026






## 33 శాతం రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయం

టిడిపి సంస్కరణలకు ఎప్పుడూ ముందుంటుంది

హోంమంత్రి వంగలపూడి అనిత

2లో..



## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్

నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు

18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్

సుమారు రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు

విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో..

గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్ ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.



## కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

స్వచ్ఛ గోదావరిపై జూన్ 25 నాటికి పూర్తిస్థాయి నివేదిక

అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి: 'స్వచ్ఛ గోదావరి– పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు చేరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కోసం జూన్ 25 లోపు పూర్తి స్థాయి నివేదికతో 'స్వచ్ఛ గోదావరి' ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఆరు జిల్లాల పరిధిలో 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మురుగు నీటి నిర్వహణ, పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమల వ్యర్థాలు నదిలో కలవకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదలాలని పవన్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.



2లో..

## రెండ్రోజల మహానాడు దిగ్విజయం

స్త్రీ శక్తి థీమ్‌కు అర్థం చెప్పేలా 33 శాతం రిజర్వేషన్లు

విజయవంత చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేనా కృతజ్ఞతలు

మహానాడు విజయవంతంపై మీడియాతో మంత్రి లోకేశ్



2లో..

## బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతర సమీక్ష

ఖరీఫ్ సన్నద్ధతపై వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమన్వయం

వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు

బహిరంగ మార్కెట్లో ధరల స్థిరీకరణకు చర్యలు

సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు.



## క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

### కాంగ్రెస్ తీరుపై హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్: రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు. 3 గంటల కరెంట్ చాలని ఈఆర్‌సీ ఎదుట కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే , అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయని పేర్కొన్నారు. అమెరికా వేదికగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయని వెల్లడించారు. పొలం అంటే ఏమిటో.. బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో.. రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో తెలియని వాళ్లు మాత్రమే 3 గంటల కరెంట్ చాలని మాట్లాడతారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టిందని, కాంగ్రెస్ మాత్రం అదే రైతును మళ్లీ చీకట్లలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీని



అటకెక్కించారని, రైతు బంధు బంద్ చేశారని, పంట బోనస్ బోగస్ చేశారని మండి పడ్డారు. ఎరువుల సరఫరాలో ఫెయిల్ అయ్యారు. పంట కొనుగోళ్లు చేయక రైతుల ప్రాణం తీస్తున్నారని విమర్శించారు. ఇవి చాలదన్నట్లు కేసీఆర్ ఎంతో శ్రమించి అమలు చేసిన 24 గంటల కరెంట్‌ను ప్రణాళిక ప్రకారం ఖతం పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు డిస్కం వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ అసలు కుట్ర ఇదేనా? అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. కరెంట్ కోతలతో, రైతులకు వాతలు పెట్టాలని చూస్తున్న రేవంత్ కుట్రలను యావత్ తెలంగాణ రైతాంగం గమనిస్తోందని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు.

## చర్లపల్లి జైలుకు బండి భగీరథ్ తరలింపు



హైదరాబాద్: పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ విచారణ ముగిసింది. 3 రోజుల పోలీస్ కస్టడీ గడువు ముగియడంతో విచారణ తర్వాత మల్కాజిగిరి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రధానంగా బాధితురాలితో ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్‌లలో చాటింగ్‌లకు సంబంధించి కొన్ని ఆధారాలను పోలీసులు ఇప్పటికే సేకరించారు. వాటి ఆధారంగానే భగీరథ్‌ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు



అమరావతి:రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్–3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ–డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్–3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లలో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్ ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశిరచుకున్నామని.. దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే.. రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌళిక సదుపాయాలు పెరిగితే.. ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు.

# 33 శాతం రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయం




అమరావతి: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ధైర్యంగా ప్రకటించిన పార్టీ తెదేపా అని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రిజర్వేషన్లపై చట్టం అమల్లోకి రాకపోయినా పార్టీ నిర్ణయం తీసుకుందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆత్మగౌరవం.. చంద్రబాబు హయాంలో వారి ఆర్థిక గౌరవం పెరిగాయి. కోటి మంది మహిళలతో డ్వాక్రా సంఘాలు విరాజిల్లుతున్నాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశం 33 ఏళ్లుగా నానుతోంది. మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నట్లుగా స్త్రీశక్తి థీమ్‌తో నిర్వహించారు. మహిళా రిజర్వేషన్లపై చట్టం అమల్లోకి రాకపోయినా పార్టీ నిర్ణయం తీసుకుందని అనిత అన్నారు. పార్లమెంటు చట్టంతో సంబంధం లేకుండా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది తమ పార్టీ నిర్ణయమని స్పష్టం చేశారు. లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదనపై పార్టీలో మరింత చర్చ చేసి 2029 ఎన్నికలనాటికి తప్పకుండా అమల్లోకి తెస్తామన్నారు. దీనికి అనుగుణంగా నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని తెలిపారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లపై ఇతర పార్టీల నిర్ణయాలపై తాము మాట్లాడమని తెలిపారు.

## బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతర సమీక్ష

అమరావతి: ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఞాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ , పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగు వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్–126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించేలా యంత్రాంగానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ధరలను అదుపులో ఉంచేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చామని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్–అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, పౌర సరఫరాల కమిషనర్ కె. కన్నా బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు, ఆయిల్ ఫెడ్ ఎండీ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రెండ్రోజుల మహానాడు దిగ్విజయం



అమరావతి: తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడు 2026 విజయవంతంగా పూర్తయింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం స్పందించారు. మహానాడు 2026 విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. స్త్రీ శక్తి థీమ్‌కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన తీర్మానానికి అందరి ఆమోదం లభించడం.. ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం ఈ మహానాడు సాధించిన మరో గొప్ప విజయం అని మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. కార్యకర్తలే అధినేత నినాదాన్ని పార్టీ జాతీయ అధినేత అమలు చేసిన ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రెండు రోజుల మహానాడుకు ఒక్క మైటీడీపీ యాప్‌లో 24.50 లక్షల డిజిటల్ అటెండెన్స్ నమోదు కావడం మరో రికార్డు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, ఓజిఆఖ, ఎఞఆఖ, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. మహానాడు 2026 విజయం మీ అందరికీ అంకితం చేస్తున్నానని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇది మీ విజయం అని మంత్రి లోకేశ్ వెల్లడించారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కోట్లాది కుటుంబసభ్యుల ఆశీస్సులతో తాను టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని ఆయన వివరించారు. ఈ మహానాడు ఘన విజయం టీడీపీ టీం కృషి అని స్పష్టం చేశారు. సమష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయగలమో టీడీపీ కుటుంబం నిరూపించిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. తెలుగుదేశం రాజకీయ పాఠశాలలో గురువు చంద్రబాబు నాయుడు సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మనకు నేర్పారని చెప్పారు. ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో మాదిరి ఒకచోట జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ కుటుంబసభ్యులు తరలివచ్చేవారని పేర్కొన్నారు. తెలుగుదేశం నా బాధ్యత అంటూ ఇప్పుడూ ప్రతి పల్లె, ప్రతి ఇల్లూ మహానాడుకు వేదిక అయి.. పసుపు జెండాలతో రెపరెపలాడిందన్నారు. కార్యకర్తలే అధినేతలై.. నేతలే మార్గదర్శులై రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగనీ రీతిలో విజయవంతం చేశారని చెప్పారు.

# క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్



హైదరాబాద్:పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పట్టణాల్లో జీవించే పేదవాడికి తన జీవనోపాధికి ఇబ్బంది లేకుండా గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి విజన్‌కు అనుగుణంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలోని 24 నియోజక వర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన పలు నమూనా డిజైన్లను పరిశీలించి పలు కీలక మార్పులు, సూచనలు చేశారు. రానున్న 40 నుండి 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కేవలం ఇళ్లు కట్టడం మాత్రమే కాదు,భవిష్యత్ తరాలకు అనుకూలంగా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, వాణిజ్య అవసరాలు, ప్రజల జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే 10 అంతస్తుల వరకు భవనాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఞాల్, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ వంటి విభాగాల పరిమాణాల రూపకల్పనలో వాస్తు అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పేద కుటుంబాలు సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి డిజైన్ ఉండాలన్నారు. పార్కింగ్‌తో పాటు షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, ఆ నియోజకవర్గ ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఉపాధి, జీవన విధానాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించేలా రోజువారీ కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భద్రత కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచే అర్బన్ హౌసింగ్ మోడల్‌ను తీసుకొస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# కాలంతో పోరాడలేక చతికిల పడ్డ కమ్యూనిస్టులు

కేరళ సిఎంగా ఉండగానే పినరయ్ విజయ్‌పై ఆరోపణలు వచ్చాయి. కూతురికి లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారన్న అభియోగాలు వచ్చాయి. ఇందులో ఆనాటి నుంచే కేసు నడుస్తోంది. తాజాగా ఇప్పుడు ఇడి రంగంలోకి దిగడంతో ఇది కాంగ్రెస్, బిజెపిల కుట్ర అని, లెఫ్ట్ పార్టీని దెబ్బతీసే కుయుక్తి అంటూ విమర్శలు చేస్తున్నారు. చాలా విచిత్రంగా ఈ రెండు పార్టీలు కలుస్తాయా అన్నది కమ్యూనిస్టులే చెప్పాలి. మరో విషయమేమంటే ఎన్నికల సందర్భంగా రాహుల్ తన ప్రచారంలో బిజెపి లెఫ్ట్‌తో కుమ్మక్కయిందని ఆరోపించారు. కాంగ్రెస్– బిజెపి రెండూ కూడబలుక్కొని కేరళంలో సిపిఎం ప్రతిష్టను దెబ్బతీయటానికి బరి తెగించాయని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇడి నోటీసులు ఇవ్వటంతో వ్యవహారం మొదలైంది. దేశంలో ప్రతిపక్ష పార్టీలపైనా, నాయకులపైనా అవినీతి ఆరోపణలు గుప్పించడం, ఆ తరువాత తన గుప్పిట్లో పెట్టుకున్న దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించడం కేంద్రంలోని మోడీ–షా ప్రభుత్వం చాలాకాలంగా అనుసరిస్తున్న విధానం అని దాదాపు అన్ని పార్టీలు చేస్తున్న ఆరోపణలే. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ల మీద సాగించిన దాష్టీకం, ఇందులో భాగమని సిపిఎం ఆరోపణ. అవినీతి పంకిలం అంటించి రాజకీయ లబ్ది పొందాలనే బిజెపి కుట్రపూరిత వ్యూహం అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనంగా ఇప్పుడు సిపిఎం ఆరోపిస్తోంది. కేరళంలో అధికారం కోల్పోయాక సిపిఎం బహుశా కనుమరుగైనట్లుగానే భావించాలి. కేరళంలో కొంత మిణుకుమిణుకుమంటున్నా,దేశంలోని అనేక రాష్ట్రాల్లో అసలు ఉనికి లేకుండా పోయింది. ముఖ్యంగా కమ్యూనిస్టులు నేలవిడిచి సాము చేయడం, పడికట్టు సిద్ధాంతాల నుంచి బయటపడక పోవడం, గతంలో లాగా పోరాటలకు దూరంగా ఉండడం వంటివన్నీ వారిని తుడిచిపెట్టేలా చేశాయి. కేరళంలో విజయన్ కుమార్తె నిర్వహణలోని సంస్థ అందించిన సేవల నిమిత్తం పొందిన ప్రతిఫలాన్ని వివాదాస్పదం చేసి, మనీ లాండరింగ్ సెక్షన్లు బనాయించిందన్నది సిపిఎం ఆరోపణగా ఉంది. రాహుల్ గాంధీ ఇంకో రెండడుగులు ముందుకేసి, పినరయి విజయన్‌ను ఎందుకు అరెస్టు చేయరంటూ ప్రశ్నించాడట. కేరళంలో అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుంచి ఒకపక్క కాంగ్రెస్, మరోపక్క సంఘ్ పరివార్ శక్తులూ సిపిఎంపై దాడులకు తెగబడుతున్నాయన్న వాదనను సిపిఎం తెరపైకి తెచ్చింది. విజయన్ ఇంటిపై కుట్రపూరిత దాడుల గురించి తెలిసిన వెంటనే దేశమంతా వెల్లువెత్తిన నిరసనలే ఎర్రజెండా పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అంటోంది. నిజానికి ఈ కేసు చాలా చిన్నది. దీనిని కోర్టులో తేల్చుకోవచ్చు. కానీ అలా చేయడం లేదు. లెఫ్ట్ రాజకీయాలకు వస్తే బెంగాల్లో 35 ఏళ్లపాటు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు. కేరళలోనూ ప ఎద్దగా అభివృద్ది జరిగిన దాఖలాలు లేవు. తరిపురలోనూ అలాగే చేశారు. అందుకే ప్రజలు వీరిని ఇంటికి పంపించారు. ఈ దెబ్బతో దేశంలో ఇక లెఫ్ట్ పార్టీలకు కాలం చెల్లినట్లే. అభివృద్ధి చెందిన దేశాల్లో, అంటే సంపన్న, వలసవాద, పారిశ్రామిక దేశాల్లో కమ్యూనిస్టు భావజాలం అంతగా విస్తరించలేకపోయింది. వలస విముక్తి ఉద్యమాలు జోరందుకున్న లేదా నవస్వతంత్ర దేశా ల్లో మాత్రం దండిగా మార్మోగింది. అలాంటి దేశాల్లో భారత్ మొదటి వరుసలో ఉంటుంది. సాంప్రదాయిక భావజాల ప్రతినిధి అయిన ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిన 1925లోనే కమ్యూనిస్టు పార్టీ ఊపిరిపోసుకుంది. ఆర్ఎస్ఎస్ కుటుంబానికి చెందిన బీజేపీ తన అధికారాన్ని పటిష్టపరచుకుంటున్న తరుణంలో కమ్యూనిస్టులు కనుమరుగైపోతుండటం ఓ వైచిత్రి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1951 –52 నాటి తొలి ఎన్నికల్లో వారు గణనీయమైన విజయాలు సాధించారు. నల్గొండ నుంచి కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజారిటీ సాధించడం గురించి అప్పట్లో గొప్ప గా చెప్పుకొన్నారు. తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కమ్యూనిస్టుల పలుకుబడి అడుగంటిన సూచనలు కనిపిస్తు న్నాయి. సు మారు 50 ఏండ్లలో ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం లేని పరిస్థితి వచ్చింది. కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వ ఓటమి కీలక పరిణామమే. దీంతో దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టుల శకం అంతరించినట్టేననే వ్యాఖ్యానాలు వినిపిస్తుండటం గమనార్హం. ఒకప్పుడు కమ్యూనిస్టులు ప్రజల కోసం ఉద్యమాలు చేసేవారు. ఇప్పుడా పరిస్థితులు లేకుండ పోయాయి. కేరళ తర్వాత బెంగాల్, త్రిపుర ఇలా మొత్తం మూడు రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు సుదీర్ఘకాలం కొనసాగాయి. కానీ ఇప్పుడదంతా గత వైభ వం. మారిన పరిస్థితుల్లో దానిని తిరిగి రాబట్టుకోవడం అంత సులభం కాదని మాత్రం చెప్పవచ్చు. కేంద్రంలో కాంగ్రెస్ ఆధిపత్యం వీగిపోయి, సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో కమ్యూనిస్టులు హస్తినలో మంత్రి పదవులూ చేపట్టారు. ఓ దశలో కమ్యూనిస్టు సీనియర్ నేత జ్యోతిబసును ప్రధాని పదవి చేపట్టే అవకాశమూ తలుపు తట్టింది. అంతటి ఉన్నతస్థితి నుంచి, నేడు ఏమాత్రం ప్రాముఖ్యం లేని స్థాయికి కమ్యూనిస్టులు పడిపోయారు. కేరళంలో తమను ఓడించిన కాంగ్రెస్‌తో తెలంగాణలో అంటకాగడం, ఒకటి రెండు స్థానాల కోసం వెంపర్లాడటం వారి దైన్యాన్ని కండ్లకు కడుతున్నది. భారత్‌లో పార్లమెంటరీ పంథాలో వెళ్లిన కమ్యూనిస్టులు కనుమరుగవుతుంటే, మరోవైపు సాయుధ పోరాటాన్ని ఎంచుకున్న కమ్యూనిస్టులు కగార్ ధాటికి నేలకొరుగుతున్నారు. కమ్యూనిస్టుల 'చారిత్రిక తప్పిదాలు', ప్రజల్లో పెరిగిన వినిమయతత్వం అందుకు దారితీశాయి అనేది అక్షరసత్యం. ప్రజలిప్పుడు డబ్బు సంపాదించటం, ఖర్చు పెట్టటం గురించి తప్ప విప్లవాలు, ఉద్యమాల గురించి ఎక్కువగా ఆలోచించటం లేదు. కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలూ కమ్యూనిస్టుల మహాప్రస్థానానికి బ్రేకులు వేశాయి.

# వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్ల విస్తరణ

విజయవాడ:ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం,
గుంటూరులో 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్లు ఉన్నాయని, కొత్తగా మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లోగా 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్లాంట్ల ద్వారా ప్రతి రోజూ 5,385 టన్నుల చెత్తను కంపోస్ట్, బయోగ్యాస్‌గా మారుస్తామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. కొండపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ను పరిశీలించగా, ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఎ÷–లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'ఏపీ ప్రజల నుంచి గత ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేసింది. అయినా 150 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిపోయింది. ఆ చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగిస్తున్నాం. వచ్చే నెలాఖరు నాటికి అన్ని ఎ÷–లాంట్లు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం. ఐదు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల కోసం ఏపీ ప్రభుత్వం రూ.59.85 కోట్లు మంజూరు చేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, ఇబ్రహీంపట్నంలో నూతన సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. విజయవాడలో ఉన్న ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం రూ.9.45 కోట్లతో ఉన్నతీకరిస్తోంది. మొత్తం ఐదు ప్లాంట్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 125 టన్నులు. ప్రతి యూనిట్‌ను రోజుకు 25 టన్నుల సామర్థ్యంతో రూపకల్పన చేశాం. ఒక్కో నూతన ఎ÷–లాంట్‌కు రూ.12.60 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఇందుకు కేంద్రం, రాష్ట్రం, పట్టణ స్థానిక సంస్థలు, ప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూర్చనున్నారు. పురపాలక వ్యర్థాలను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. పట్టణ వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తాం. సుస్థిర వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి దిశగా కీలక అడుగు వేశాం. డంపింగ్ యార్డుల భారాన్ని తగ్గించేందుకు సీబీజీ ఎ÷–లాంట్లు దోహదపడతాయి. పట్టణ ఇంధన భద్రతను బలోపేతం చేసే ప్రాజెక్టుగా సీబీజీ ఎ÷–లాంట్లు ఉపయోగపడతాయి. దీర్ఘకాలిక పర్యావరణ, ఆర్థిక సుస్థిరతకు ఈ ప్రాజెక్ట్ భరోసా ఇస్తుంది. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా సీబీజీ ఎ÷–లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం.

## కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్

హైదరాబాద్: కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర సహకారం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాబోయే ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దీనిపై సమీక్ష నిర్వహించి, ఆ బాధ్యతను కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు అప్పగిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ఈ ఇంటర్‌సిటీ రైళ్లు 20 కోచ్‌ల కాన్ఫిగరేషన్‌తో, ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్, సురక్షితమైన కోచ్ డిజైన్ వంటి ఆధునిక సదుపాయాలను కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వీటిని సాధారణంగా సుమారు 300 కిలోమీటర్ల దూరం ఉన్న మార్గాల్లో
నడిపిస్తారని తెలిపారు. అలాగే ప్రతి ట్రిప్‌లో చాలా స్టాప్‌లు ఉంటాయని కేంద్ర మంత్రి చెప్పారు.
ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల మధ్య ప్రజలు సులభంగా ప్రయాణించేందుకు ఈ రైళ్లు ఉపయోగపడతాయని అన్నారు. ఇవి తమ సమీప పట్టణాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటాయని చెప్పారు. అలాగే ఆరోగ్యం, ఉద్యోగం, ఉపాధి కోసం ప్రయాణించే సామాన్య ప్రజలకూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు

న్యూఢిల్లీ:స్వచ్ఛందంగా ప్రాస్టిట్యూషన్‌ను ఎంచుకోవడం, మానవ అక్రమ రవాణా బారినపడి సెక్స్ వర్క్‌లోకి దిగడం మధ్య స్పష్టమైన తేడా ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇష్టపూర్వకంగా సెక్స్ వర్క్ చేసే వయోజనులను వేధించవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సెక్స్ వర్కర్లకు చట్టపరంగా సమాన రక్షణ ఉండాలని పేర్కొంది. దాడుల సమయంలో వారి గుర్తింపును వెల్లడించొద్దని మీడియాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. దేశంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమగ్ర మార్గదర్శకాలు జారీ చేసింది. స్వచ్ఛందంగా సెక్స్ వర్క్‌ను ఎంచుకున్న వారికి, మానవ అక్రమ రవాణా ముఠాల బారిన పడి ఈ రొంపిలో కూరుకుపోయిన బాధితులకు మధ్య తేడాను గుర్తించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సొంత ఇష్టంతో సెక్స్ వర్క్ నిర్వహించే వయోజనులపై దాడులు చేయడం, క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం లైంగిక వృత్తిలో తల్లి ఉందనే ఏకైక కారణంతో ఆమె నుంచి బిడ్డను బలవంతంగా వేరు చేయలేరని కూడా సుప్రీం కోర్టు పేర్కొంది. రెస్క్యూ ఆపరేషన్ల సమయంలో సెక్స్ వర్కర్ల ఫోటోలు, వీడియోలు ప్రసారం చేయడం నేరమని పేర్కొంది. నివాస ధ్రువీకరణ పత్రాలు లేకపోయినప్పటికీ సెక్స్ వర్కర్లందరికీ తక్షణమే ఆధార్ కార్డులు జారీ చేయాలని కూడా ఆదేశించింది. స్వచ్ఛందంగా ఈ మార్గాన్ని ఎంచుకున్న వారిని వదిలి, మహిళలు, మైనర్లను అక్రమ రవాణా చేసే మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది.

# పది రోజుల నుండి నీటి లేక అల్లాడుతున్న గ్రామస్తులు పట్టించుకోని పంచాయతీ అధికారి

## మోటర్ మరమ్మతులకు గ్రామపంచాయతీలో ఫండ్స్ లేవంటూ చేతులెత్తేసిన అధికారి

## త్రాగు, సాగునీరు అందిస్తానన్న నాయకులు ఎక్కడున్నారు సారు

## త్రాగునీరుకే దిక్కు లేక అల్లాడిపోతున్న జనం పట్టించుకోని ప్రభుత్వం






**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :**

– గోనెగండ్ల ( రిపోర్టర్ రుద్ర ) :- మండల పరిధి గంజిహళ్లి గ్రామంలో గత పది రోజుల నుండి తీవ్రంగా నీటి ఎద్దడి సమస్య తీవ్ర రూపం దాల్చింది. నీటి పంపు మరమ్మతులు చేయించడంలో జాప్యం, అక్కడక్కడ పగిలిపోయిన పైపులను మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారి, ప్రతి మనిషికి నిద్ర లేచినప్పటి నుండి పడుకునేంతవరకు, నీటితో అవసరం, అలాంటిది నీరే దొరకకపోతే మనిషి పరిస్థితి ఏంటి, గ్రామాలకు సర్పంచులు లేకపోవడంతో, ఎక్కడి సమస్యలు అక్కడే చెత్త కుప్పల పేరు పోయాయి, దర్శనామిస్తున్నాయి. పక్కనే ఉన్న హంద్రీనీవా నుండి గ్రామానికి నీటి సరఫరా చేస్తున్నారు. పగిలిన నీటి పైపులను మరమ్మతులు చేయకుండా, పాడైన నీటి పంపులను మరమ్మతులు చేయించకుండా, గ్రామ పంచాయతీ అధికారి గ్రామంలో నీటి కొరత సృష్టించారని గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామంలో నీరు లేక ద్విచక్ర వాహనాలు, ఆటోలలో పొలాల నుండి తెచ్చుకోవాల్సి వస్తుందని, ఇలా ఎన్ని రోజులు ఈ అవస్థలు పడాలని ఆవేదన వ్యక్తం చేసారు. ఎలక్షన్ల ముందు గ్రామానికి త్రాగునీరు, సాగునీరు అందిస్తామని గొప్పలు చెప్పిన నాయకులు, సాగునీరు దేవుని కేరుక గాని గ్రామానికి త్రాగునీరు కల్పించే దుస్థితిలో లేక కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకురాలు మాజీ ఎంపీ బుట్టా రేణుకమ్మ, పార్టీ అధికారంలో లేకున్నా నీటి సమస్య తన దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆమె, బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నీటి ట్యాంకర్లతో గ్రామంలో నీటి సరఫరా చేస్తుంది. అధికారంలో ఉన్న కూటమి పార్టీ నాయకులు సమస్య పరిష్కారానికి ముందుకు రావడం లేదు, గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న, సమస్యపై దృష్టి సారించని నాయకులు, గ్రామ అభివృద్ధికి ఇలాంటివారు తోడ్పాటు ఇవ్వగలరని, గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులు గ్రామ అభివృద్ధి పై నిర్లక్ష్యం వహిస్తే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అసమర్థత పాలకులకు, పాలనకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఇప్పటికైనా మేల్కొని సమస్యకు పరిష్కారం చూపాలని అధికార పార్టీ నాయకులకు డిమాండ్ చేశారు. అలాగే నీటి సమస్యపై కొంతమంది గ్రామస్తులు నీటి సరఫరా కొరత ఎందుకు వచ్చిందని సంబంధిత గ్రామాధికారిని నిలదీయగా,

మోటర్లు మరమ్మతులు చేయించడానికి, పంచాయతీలో ఫండ్స్ లేవని చెప్పినట్టు సమాచారం, ఓ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్లకు రాష్ట్రంలో ఎగ్రామంలో కూడా వేసవిలో నీటి కొరత రాకుండా చూడాలని ఓ పక్క చెబుతున్న, నీటి సమస్య తీవ్రతరం దాల్చింది. ఈ సమస్యకు కారణం ఎవరు ముఖ్యమంత్రి అబద్ధాలు చెబుతున్నారా, సంబంధిత గ్రామ అధికారి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. గంజహళ్లి గ్రామ నీటి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామ ప్రజలు తెలిపారు.

# ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు " ఆపరేషన్ దండాయన" నిరంతరం కొనసాగుతుంది :- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లి

**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :-**




కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మండలకేంద్రమైన గోనెగండ్లలోని బాషా ఫంక్షన్ హాల్ నందు సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో మహిళలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి, ఆదోని డిఎస్పి ఉపేంద్ర బాబు, గోనెగండ్ల ఎమ్మార్వో రాజేశ్వరి, ఎంపీడీవో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు మరియు బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, మహిళల పై జరుగుతున్న నేరాలలో నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఆంధ్రప్రదేశ్ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, మహిళా ఓ శిశు భద్రత విభాగం ఐజీపీ శ్రీమతి బి. రాజకుమారి ఆధ్వర్యంలో మరియు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ (ౡజూవవం ౹తీఋుశ్రీ వీశీఅఱ్‌శీతీఱఅస్త్ర) విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహ హింస, పోక్సో కేసుల్లో తదితర నేరస్తులపై నిఘాకు మరియు నేరాల నియంత్రణకు శ్రీ శక్తి కార్యక్రమలలో భాగంగా "ఆపరేషన్ దండాయన" ను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడమైనది. మహిళలపై జరిగే నేరాలపై (వతీశీ ౹శీశ్రీవతీఱఅషవ ౯ాశీశ్రీఱషవ) సత్వర విచారణ, నేరస్తులకు కఠిన శిక్షలు విధించడం, నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు అన్ని యూనిట్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో 60 రోజుల్లోగా చార్టిషీట్ దాఖలు చేయాలని, సంచలన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి శిక్షలు విధించాలి అని స్పష్టం చేశారు. బాధిత మహిళలకు ఎన్జీవోల సహకారంతో కౌన్సెలింగ్, న్యాయ సహాయం అందించడంతో పాటు, పునరావృత నేరస్తులు, అనుమానితులపై ౣూూ సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరవాలని ఆదేశించారు మరియు నిరంతరం నిఘా ఉంచాలని చెప్పారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను పునఃపరిశీలించి ప్రాధాన్యతగా చార్జిషీట్లు దాఖలు చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో 'నైబర్హుడ్ వాచ్' అమలు చేస్తూ, జియోటాగింగ్ ద్వారా నిఘా పెంచాలని సూచించారు. నేరస్తుల్లో పరివర్తన తీసుకొచ్చేందుకు సామాజిక కార్యకర్తలతో "పరివర్తన సదస్సులు" నిర్వహించాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇటీవల నమోదైన కేసుల్లో వచ్చిన తీర్పులను పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో చట్టంపై భయం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, "మహిళలపై నేరాల విషయంలో మా వైఖరి (వతీశీ ౹శీశ్రీవతీఱఅషవ ౯ాశీశ్రీఱషవ) మరియు జశీఅజఱవ్‌ఱశీఅ ఋంవస జూశీశ్రీఱషఱఅస్త్ర నినాదంతో నిందితులు ఎంతటి ప్రభావశీలురైనా కఠినంగా శిక్షిస్తాం. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు " ఆపరేషన్ దండాయన" నిరంతరం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. యువత డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ మైనర్లకు వాహనాలు ఇవ్వడంపై తల్లిదండ్రులకు అవగాహన తెలుపాలని ఎస్పీ సూచించారు. మహిళా భద్రత కోసం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ఎలాంటి నేరాన్ని ఉపేక్షించవద్దని తెలిపారు.

# ప్రాతకోటలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణమాండ్ర, ఎమ్మెల్యే

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 29**

నందికొట్కూర్ నియోజకవర్గ పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామంలో గ్రామ నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి లు, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాతకోట గ్రామ మరియు పగిడ్యాల మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# నందికొట్కూరు అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## డివైడర్లు సెంటర్ లైట్లు భూమి పూజ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 29**



నందికొట్కూరు అభివృద్ధి టిడిపి తో నే సాధ్యం కొత్త బస్టాండ్ నుండి శ్లోక స్కూల్ వరకు డివైడర్లు సెంటర్ లైట్లు ఏర్పాటుకు భూమి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మండ్రా శివానందరెడ్డి లు శిలాఫలకం ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండ్రా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొట్కూరు ?2014 నుండి 2019 వరకు ఉన్న టిడిపి ప్రభుత్వం మన అభివృద్ధి చేసింది...గత ఐదేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ పట్టణ ట్రాఫిక్ సమస్యల నివారణకై రూ 3 కోట్ల తో బిపిఎస్ ఎల్ఆర్ నిధుల కింద ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ నుండి కొత్త బస్టాండ్ వరకు శ్లోక స్కూల్ నుండి 340 -సి వరకు రోడ్డు ఎక్స్టెన్షన్ కోసం ప్రభుత్వానికి లేఖలు పంపాము. డివైడర్ ఏర్పాట్లు 3 నెలల లోపూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి టిడిపి నాయకులు పట్టణ సీఐ, టిడిపి కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

హైదరాబాద్,పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పట్టణాల్లో జీవించే పేదవాడికి తన జీవనోపాధికి ఇబ్బంది లేకుండా గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి విజన్‌కు అనుగుణంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలోని 24 నియోజక వర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన పలు నమూనా డిజైన్లను పరిశీలించి పలు కీలక మార్పులు, సూచనలు చేశారు. రానున్న 40 నుండి 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కేవలం ఇళ్లు కట్టడం మాత్రమే కాదు,భవిష్యత్ తరాలకు అనుకూలంగా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, వాణిజ్య అవసరాలు, ప్రజల జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే 10 అంతస్తుల వరకు భవనాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఃహాల్, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ వంటి విభాగాల పరిమాణాల రూపకల్పనలో వాస్తు అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పేద కుటుంబాలు సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి డిజైన్ ఉండాలన్నారు. పార్కింగ్‌తో పాటు షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, ఆ నియోజకవర్గ ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఉపాధి, జీవన విధానాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించేలా రోజువారీ కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భద్రత కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచే అర్బన్ హౌసింగ్ మోడల్‌ను తీసుకొస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# ఆయిల్ పామ్ అమలులో తెలంగాణ అగ్రస్థానం

హైదరాబాద్, ఆయిల్ మిషన్ ఆన్ ఎడిబిల్ ఆయిల్– ఆయిల్ పామ్ అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో సాధించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. జాతీయ ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ వాటా 36 శాతంగా నమోదయిందన్నారు.

శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2021–2026 మధ్య దేశంలో 2.73 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు అయిందని తెలిపారు. అందులో 98,112 హెక్టార్లతో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల కృషితోనే ఈ అగ్రస్థానం సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం1.16 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని చెప్పారు. 79,448 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రైతులకు ఎకరాకు రూ.2 నుంచి 3 లక్షల వార్షిక ఆదాయం అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తుందన్నారు. ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు రూ.23,501/ మెట్రిక్ టన్ను గిట్టుబాటు ధరగా ఉందని తెలిపారు. ఃగుమతి సుంకం పెంపుతో ధర రూ.25,000 వరకు పెరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే 3 ప్రాసెసింగ్ మిల్లులు, మరో 7 నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. 2026?27లో అదనంగా 85 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు తెలిపారు.

# రుణం తిరిగి చెల్లించిన అంబానీ.. దూసుకెళ్తున్న రిలయన్స్ షేర్లు..

ఒకప్పుడు దిగ్గజ పారిశ్రామికవేత్తల్లో ఒకరిగా ఉన్న అనిల్ అంబానీ.. తర్వాతి కాలంలో తన ప్రాభవాన్ని కోల్పోయారు. అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈ క్రమంలోనే తన కంపెనీల షేర్లు కూడా కుదేలయ్యాయి. గరిష్ట స్థాయిల నుంచి దిగొచ్చాయి. అయితే ఇప్పుడు ఒక సానుకూల ప్రకటనతో షేర్లు దూసుకెళ్తున్నాయి. వరుసగా అప్పర్‌సర్క్యూట్లు కొడుతుండటం విశేషం.



అనిల్ అంబానీ.. ఒకప్పుడు తన సోదరుడు ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, భారత్‌లోనే అత్యంత కుబేరుడు అయిన ముకేశ్ అంబానీ కంటే అత్యంత ధనవంతుడు. అయితే కాలం గడుస్తున్న కొద్దీ అనిల్ అంబానీ తన సంపద కోల్పోతూ వచ్చారు. బ్యాంకుల వద్ద అప్పులు ఎక్కువగా తీసుకొని వాటిని చెల్లించలేకపోయారు. వ్యాపారాల్లో నష్టాలు వచ్చాయి. దీంతో అంబానీ ఒక దశలో దివాలా తీసినట్లు స్వయంగా ప్రకటించారు. వేల కోట్లుగా ఉన్న ఆస్తులు వందల కోట్లకు చేరాయి. అనిల్ అంబానీకి ఇక ఇప్పుడు మంచి రోజులు వచ్చిన ట్లే కనిపిస్తోంది. ఇన్ని రోజులు మీడియాకు దూరంగా ఉన్న ఆయన కొద్ది రోజుల కిందట ముకేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ కార్యక్రమంలో కనిపించారు.

తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ.. ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డీబీఎస్ బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాల్ని సెటిల్ చేసినట్లు తెలిసింది. ఈ క్రమం లోనే రిలయన్స్ పవర్ షేర్లు ఇవాళ్టి సెషన్‌లో దూసుకెళ్లాయి. ప్రస్తుతం వార్త రాసే సమయం లో దాదాపు 5 శాతం లాభంతో రూ. 23.90 వద్ద ఉంది. ఇక గత 5 రోజుల్లో చూసుకుంటే ఏకంగా 20 శాతానికిపైగా షేరు పుంజుకుంది. ఈ స్టాక్ ఏడాది వ్యవధిలోనే ఏకంగా 130 శాతానికిపైగా ఎగబాకింది.

రిలయన్స్ పవర్ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 33.15 కాగా.. కనిష్ట విలువ రూ. 9.05 గా ఉంది. గత నాలుగేళ్లలో ఈ స్టాక్ 2 వేల శాతానికిపైగా పెరిగింది. 2020 మార్చి 27న రూ.1.13 వద్ద ఉండగా.. ఇప్పుడు రూ. 23 లెవెల్‌కు చేరుకుంది. రిలయన్స్ పవర్ ఎంక్యాప్ ప్రస్తుతం రూ. 9.11 వేల కోట్లుగా ఉంది. మరోవైపు రిలయన్స్ పవర్ పేరెంట్ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి రూ. 2100 కోట్ల మేర బకాయిలు ఉండగా.. దీనిని కూడా తిరిగి చెల్లించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ స్టాక్ కూడా భారీగా పెరుగు తోంది. ఇవాళ 5 శాతాని కిపైగా పెరిగి ఇంట్రా డేలో రూ. 253.40 వద్ద గరిష్టాన్ని తాకింది. ఇది 5 రోజుల్లో 27 శాతా నికిపైగా పెరగడం విశేషం. 6 నెలల్లో 44 శాతానికిపైగా ఎగబాకిం ది. ఏడాదిలోనే 70 శాతం పుంజుకుంది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 9.91 వేల కోట్లుగా ఉంది. ఇక రానున్న రోజుల్లో కూడా ఈ షేర్లు పెరిగే అవకాశాలే ఉన్నట్లు తెలుస్తోంది.

# క్రెడిట్ కార్డ్ బిల్లు కట్టలేకపోతున్నారా?

క్రెడిట్ కార్డుల వినియోగం ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందని చెప్పొచ్చు. అత్యవసర సమయాల్లో ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది క్రెడిట్ కార్డు బిల్లును సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతుంటారు. వారి కోసం ఒక మంచి ఆప్షన్ ఉందని తెలుసా? అదే క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్. మరి ఇప్పుడు దీని గురించి తెలుసుకుందాం.

మీరు క్రెడిట్ కార్డు వాడుతున్నారా? మరి బిల్లు సకాలంలో చెల్లిస్తున్నారా? చాలా మంది ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల్ని ఎక్కువ వినియోగించి పరిమితికి మించి ఖర్చులు చేస్తున్నారు. ఇక దానిని గడువులోగా చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటప్పుడు ఆ బిల్లును ఇతర క్రెడిట్ కార్డుకు బదిలీ చేసుకోవచ్చని తెలుసా. క్రెడిట్ కార్డు చెల్లింపుల విషయంలో బ్యాలెన్స్ బదిలీ అనేది ఒక రక్షణ ఆయుధంగా పనిచేస్తుంది. ఇప్పుడు ఈ బ్యాలెన్స్ బదిలీ అంటే ఏంటో చూద్దాం. మీ దగ్గర రెండు క్రెడిట్ కార్డులు ఉన్నాయనుకుందాం. దాంట్లో మొదటి క్రెడిట్ కార్డుపై బిల్లు బకాయి ఉంది. అయితే మీరు బిల్లు చెల్లించడానికి నగదు లేకుంటే..




మొదటి క్రెడిట్ కార్డులోని బ్యాలెన్స్‌ను రెండో క్రెడిట్ కార్డుకు ట్రాన్స్‌ఫర్ చేసి కొన్నాళ్ల తర్వాత (బిల్లింగ్ సైకిల్ ప్రకారం) బిల్లు చెల్లించొచ్చు. క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ బదిలీ కోసం నెట్ బ్యాంకింగ్ సహా ఆయా క్రెడిట్ కార్డుల కస్టమర్ కేర్‌ను సంప్రదించొచ్చు. క్రెడిట్ కార్డు బిల్లు సకాలంలో చెల్లించని పక్షంలో డిఫాల్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సందర్భంలోనే బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ ఉపయోగపడుతుంది. డిఫాల్ట్ అవ్వకుండా కాపాడుతుంది. మీ దగ్గరుండే అదనపు క్రెడిట్ కార్డుకు గల 30-45 రోజుల బిల్లింగ్ సమయాన్ని ఉపయోగించుకోవచ్చు.

బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ సేవలపై రుసుములు, ఇతర వడ్డీ వంటివి అమలవుతాయి. ఈ సేవలపై 1 నుంచి 5 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీ ఉండొచ్చు. రెండో కార్డుపై కూడా నిర్దేశిత పరిమితి (30-45 రోజులు) దాటాక వడ్డీ రేటు వర్తిస్తుంది. ఇవి బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. బిల్లు చెల్లించేందుకు తక్కువ టైంలో లోన్ పొందలేని పరిస్థితుల్లో ఉన్నవారు, ఇప్పటికే రుణ భారంతో ఇబ్బంది పడేవారు బకాయిల్ని చెల్లించేందుకు ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చు. ఇక క్రెడిట్ కార్డు బకాయి బ్యాలెన్స్ ఎక్కువగా ఉన్నప్పుడు పర్సనల్ లోన్ ఎంచుకోవచ్చు. దీంట్లో లోన్ తీర్చే వ్యవధి ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే హోం లోన్ ఉన్న వారు టాప్ అప్ హోం లోన్ పరిశీలించొచ్చు. తరచుగా బ్యాలెన్స్ బదిలీ అవకాశాన్ని ఎంచుకున్నప్పుడు క్రెడిట్ స్కోరు తగ్గే అవకాశం ఉంటుంది. లోన్ పొందడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డుల ఆమోదం కూడా కష్టతరమవుతుంది.

# మళ్లీ భారీగా జంప్.. లేటెస్ట్ రేట్లు ఇవే..

యూఎస్ ఫెడరల్ రిజర్వ్ దెబ్బకు బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచిన సమయంలో.. డాలర్, బాండ్ ఈల్డ్స్‌కు మంచి డిమాండ్‌తో బంగారం ధరలు పడిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని దఫాలుగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చింది. ఈ క్రమంలో కాస్త అటూఇటుగా కదలాడాయి. అయితే ఇటీవల కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని సంకేతాలు వినిపిస్తున్నాయి. దీంతో గోల్డ్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఇవాళ ఫెడ్ సమావేశం నిర్ణయాలు వెలువడనున్నాయి. ఈసారి వడ్డీ రేట్లు తగ్గిస్తుందా? తగ్గించేదానిపై ఏమైనా సంకేతాలిస్తుందా? అనేదానిపైనే అందరి దృష్టి నెలకొంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లు పెంచితే.. బంగారం ధరలు పడుతుంటాయి. అదే తగ్గిస్తే మాత్రం.. బంగారం ధరలు అడ్డూఅదుపూ లేకుండా పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంటర్నేషనల్ మార్కెట్లలో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2158 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు స్పాట్ సిల్వర్ రేటు 25 డాలర్ల దిగువకు చేరింది. ఇక డాలర్‌తో చూస్తే రూపాయి మారకం విలువ పతనమైంది. ప్రస్తుతం రూ



.83.048కి చేరింది. ఇక దేశీయ మార్కెట్లలో పుత్తడి ధరలు ఎగబాకుతున్నాయి. ఒకరోజు స్వల్పంగా తగ్గితే.. మరుసటి రోజు అంతకుమించి పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో బంగారం ధర 22 క్యారెట్లపై రూ. 420 పెరగ్గా.. తులానికి రూ. 160,800 మార్కుకు చేరింది. ఇక 24 క్యారెట్స్ పసిడి ధర రూ. 460 ఎగబాకి 10 గ్రాములపై రూ. 166,330 మార్కు వద్ద ట్రేడవుతోంది. కిందటి రోజు బంగారం ధరలు వరుసగా రూ. 210, రూ. 230 చొప్పున తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా గోల్డ్ రేట్లు ఎగబా కాయి. ఇక్కడ ప్రస్తుతం తులం బంగారం రేటు 22 క్యారెట్లపై రూ. 420 పెరిగి రూ. 160,950 వద్ద ఉండగా.. 24 క్యారెట్స్ స్వచ్ఛమైన బంగారం రేటు రూ. 460 ఎగబాకి రూ. 166,480కి చేరింది. ఇక బంగారం రేట్లు పెరిగిన తరుణంలో వెండి ధరలు కూడా ఎగబాకాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఇది రూ. 300పెరిగి రూ. 177,300 మార్కు వద్ద కదలాడుతోంది. మరోవైపు హైదరాబా ద్‌లో వెండి ధర రూ. 300 పెరిగి రూ. 180,300 మార్కు వద్ద కొనసాగుతోంది. బంగారం, వెండి ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయి. స్థానిక పన్ను రేట్లు ఈ ధరల్ని ప్రభావితం చేస్తుంటాయి.

# లక్షల్లో సిమ్ కార్డుల రద్దుకు కేంద్రం ఆదేశాలు..

సిమ్ కార్డులకు సంబంధించి ఎన్నో స్కామ్స్ బయటపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నకిలీ లేదా తప్పుడు సిమ్‌కార్డుల్ని ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. దీని కోసం ప్రత్యేక విభాగం రంగంలోకి దిగింది కూడా. ఏకంగా భారత్‌లో 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించింది. భారత్‌లో దాదాపు 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు.. తప్పుడు/నకిలీ ప్రూఫ్స్ ఆధారంగా జారీ అయినట్లు తెలిసింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ వెల్లడించింది. తమ విశ్లేషణలో ఇది తేలిందని పేర్కొంది. ఈ మేరకు తాము ఇప్పటికే ఎయిర్‌టెల్, జియో సహా వొడాఫోన్ ఐడియా సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు స్పష్టం చేసింది. ఇప్పటికే కొన్ని అనుమానాస్పదంగా అనిపించిన నంబర్ల లిస్ట్ విడుదల చేసి.. వాటి పత్రాల్ని తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అవి బోగస్ ప్రూఫ్స్ అని తేలిదే వెంటనే సదరు సిమ్ కార్డుల్ని రద్దు చేయాలని తెలిపింది డీఓటీ.



దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డీఓటీకి చెందిన ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్.. సంచార్ సాతీ కార్యక్రమం కింద విశ్లేషించింది. వీటిల్లో మొత్తం 21 లక్షల వరకు సిమ్ కార్డుల్ని యాక్టివేట్ చేసుకునేం దుకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించినట్లు గుర్తించింది. చాలా సిమ్స్‌ను వీటిల్లో సైబర్ నేరాల కోసం వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఒకవేళ ఇదే నిరూపితమైతే గనుక ఆ సిమ్ కార్డు రద్దు చేయడం సహా.. దానిని వినియోగించిన ఫోన్ కూడా పనిచేయకుండా చేస్తామని.. ఏఐ అండ్ డీఐయూ డైరెక్టర్ జనరల్ ముకేశ్ మంగళ్ తెలిపారు. అంటే సిమ్‌తో పాటుగా ఫోన్ కూడా ఇకపై పనిచేయదన్నమాట. భారత్‌లో 1.92 కోట్ల మంది వరకు 9 సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకోగా.. వీరిలో చాలా మంది సర్వీస్ ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు తెలియకుండానే.. వారి పేరిట తీసుకునే సిమ్ కార్డుల్ని గుర్తించి.. వాటిని రద్దు చేయించేందుకు సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు ఇప్పటికే సర్వీస్ ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తి చేసే క్రమంలోనే పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు డిస్ కనెక్ట్ అవుతాయని భావిస్తోంది ప్రభుత్వం. ఈ మొత్తం ఆపరేషన్‌లో సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. దాదాపు 1.8 లక్షల వరకు మొబైల్ హ్యాండ్‌సెట్స్ పనిచేయకుండా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డీజీపీ శంకర్ జివాల్ మాట్లాడుతూ.. 90 శాతం వరకు సైబర్ నేరాలకు తప్పుడు సిమ్‌కార్డుల్నే వాడుతున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు తమను ట్రాక్ చేసేందుకు వీల్లేకుండా వీటిని ఉపయోగిస్తున్నారని చెప్పారు.

# జాబిల్లి అవతలివైపునకు చైనా రాకెట్.. భారత్ సహా పొరుగు దేశాలు ఆందోళన!

పొరుగు దేశం చైనా చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు పొరుగు దేశాలను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఆ దేశం చేపట్టిన ప్రయోగాల వల్ల తమ భూభాగంపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నాయి. ఉపగ్రహాలు, రాకెట్లు నియంత్రణ కోల్పోయి భూ వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు శిథిలాలు పొరుగు దేశాల్లో కూలిపోయిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా, చైనా ఓ భారీ ప్రయోగం చేపట్టింది. ఏకంగా చంద్రుడి చీకటి ప్రాంతానికి రాకెట్‌ను పంపడం గమనార్హం. జాబిల్లి ఆవలి ప్రదేశంలోకి చైనా ఓ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం.. బుధవారం ఉదయం హైనాన్స్ ప్రావిన్సుల నుంచి లాంగ్ మార్చ్ 8 రాకెట్ ద్వారా క్యూకియావ్-2 అనే 1.2 టన్నుల బరువున్న శాటిలైట్‌ను పంపారు. భవిష్యత్తులో చంద్రుడిపై ప్రయోగాలకు సంబంధించిన సమాచారాన్ని భూమిపైకి పంపేందుకు దీనిని డ్రాగన్ వినియోగించనుంది. సాధారణంగా చంద్రుడిపై మనకు కనిపించే భాగం నుంచి భూమిపైకి సమాచారం పంపడం సులువు. కానీ, చీకటిగా ఉండే ఆవలి భాగం నుంచి కమ్యూనికేషన్లను నెలకొల్పడం అసాధ్యం. కానీ, చైనా ప్రమాదకర ప్రయోగం నిర్వహించింది. తాజాగా, ప్రయోగించిన క్యూకియావ్-2 చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ.. వచ్చే మే నెలలో చేపట్టనున్న ఛాంగీ-6 మిషన్ నుంచి సంకేతాలను భూమిపైకి చేరవేయాల్సి ఉంటుంది. చాంగీ ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి అవతలివైపు ఉన్న మట్టి, ఇతర ఖనిజాల నమూనాలను చైనా సేకరించనుంది. 2026లో ప్రయోగించే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చాంగీ-7, 2028లోని చాంగీ-8కు కూడా ఈ ఉపగ్రహం సహకారం అందిస్తుంది. అంతేకాదు, జాబిల్లిపైకి తలపెట్టిన మానవసహిత యాత్రలకు, ఇతర గ్రహాలపై కార్యకలాపాల నిర్వహణకు కమ్యూనికేషన్స్‌ను చైనా దీని నుంచే నిర్వహించనుంది. ఎనిమిదేళ్ల జీవితకాలంతో క్యూకియావ్‌ను రూపొందించింది. తాజా ప్రయోగంలోనే తియాండు-1,2 అనే మినీ ఉపగ్రహాలను కూడా పంపింది. కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సమూహాన్ని ఏర్పాటు సాధ్యాసాధ్యాలను వీటి ద్వారా పరీక్షించనుంది.



చంద్రుడి దక్షిణ ధ్రువంలో నిర్మించ తలపెట్టిన ల్యాబొరేటరీకి ఇవి నేవిగేషన్, రిమోట్‌సెన్సింగ్, కమ్యూనికేషన్ సేవలను అందిస్తాయి. 2019లో చంద్రుని ఆవలివైపు అడుగుపెట్టిన మొదటి, ఏకైక దేశంగా చైనా అవతరించింది. దీనికి కొనసాగింపు ఛాంగీ-6 మిషన్. అక్కడ నుంచి నమూనాలను సేకరించి భూమికి తిరిగి పంపడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ దశాబ్దం చివరినాటికి చంద్రుడిపై మానవుల్ని పంపే మిషన్లపై అమెరికా, చైనాలు పనిచేస్తున్నాయి. క్యూకియావ్-2 కూడా ఛాంగీ-6లో భాగమే. ఈ ఏడాదిలో 100 మిషన్లను చైనా ప్లాన్ చేసింది. గతేడాదితో పోల్చితే ఇది 40 శాతం అధికం. ప్రభుత్వ యాజమాన్యంలోని స్పేస్ కాంట్రాక్టర్ చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్పొరేషన్ దాదాపు 70 ప్రయోగాలను నిర్వహిస్తుంది. మిగిలినవి చైనా స్పేస్ స్టార్టప్‌లు చేపడతాయి. చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో వాణిజ్య అంతరిక్ష ప్రయాణాన్ని ఒక ప్రధాన అభివృద్ధి చెందుతున్న పరిశ్రమగా గుర్తించినట్టు చైనా ప్రీమియర్ లీ కియాంగ్ అన్నారు. అయితే, ఆ కార్యకలాపాలు పొరుగు దేశాలతో ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తాయి. అలాగే, రాకెట్ శిథిలాలు కూడా ఆ దేశాల్లో కూలిపోయే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం ప్రయోగించిన లాంగ్ మార్చ్ 8 రాకెట్ శిథిలాలు తమ దేశ దక్షిణ భాగం పనయ్ దీవుల్లో కూలిపోయినట్టు గుర్తించామని ఫిలిప్పీన్స్ స్పేస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. అంతేకాదు, రాకెట్ ఎగువ దశలు నియంత్రణ కోల్పోయి వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# ప్రపంచంలోనే సంతోషకరమైన దేశంగా మళ్లీ అదే.. భారత్ స్థానం ఎక్కడంటే?

గత దశాబ్ద కాలం నుంచి ప్రపంచంలోని సంతోషకరమైన దేశాల జాబితాను రూపొందిస్తుండగా.. వరుసగా ఏడో ఏడాది నార్డిక్ దేశం ఫిన్‌లాండ్ టాప్‌లో నిలిచింది. 2018 నుంచి వరుసగా ఫిన్‌లాండ్ మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. నార్డిక్ దేశంలోని 5.5 మిలియన్ల మంది ప్రజలు తమను తాము నిశ్చలంగా విచారానికి గురయ్యే వారిగా అభివర్ణించుకుంటారు. బహిరంగంగా ఆనందాన్ని ప్రదర్శించడాన్ని అనుమానంతో చూస్తారని అంగీకరించారు. ఈ జాబితాలో టాప్ 10లో ఐరోపా దేశాలే ఉన్నాయి. ప్రపంచంలోనే సంతోషకరమైన దేశాల జాబితాలో మరోసారి ఫిన్‌లాండ్ మొదటి స్థానం దక్కించుకుంది. మొత్తం 143 దేశాల జాబితాలో ఫిన్‌లాండ్ తొలిస్థానంలో నిలవడం వరుసగా ఇది ఏడోసారి కావడం చెప్పుకోదగ్గ అంశం. 2018 నుంచి ఆ దేశం అగ్రస్థానం సాధిస్తూ వస్తోంది. ఇక, ఈ జాబితాలో భారత్ 123వ స్థానంలో నిలిచింది. గతేడాది కూడా భారత్ ఇదే స్థానంలో నిలవడం గమనార్హం. ఇక, తాలిబన్ల అరాచక పాలనలో మగ్గిపోతున్న అఫ్గనిస్థాన్ అట్టడుగున ఉంది. అత్యంత సంతోషంగా ఉన్న మొదటి పదింటిలోనూ నార్డిక్ దేశాలుగా పిలిచే ఉత్తర ఐరోపాలోని ఫిన్‌లాండ్ తర్వాత డెన్మార్క్,ఐస్‌లాండ్, స్వీడన్ నిలిచాయి. గత పదేళ్లుగా ఈ జాబితాను రూపొందిస్తుండగా.. తొలిసారి అమెరికా, జర్మనీలు టాప్ 20లో చోటుదక్కించుకోలేకపోయాయి. అమెరికా 23, జర్మనీ 24వ స్థానంలో నిలిచాయి. అనూహ్యంగా కోస్టారికా, కువైట్‌లో టాప్ 20లో చేరాయి. ఆ రెండు దేశాలు వరుసగా 12, 13 స్థానాల్లో నిలవడం విశేషం. ప్రపంచంలోని అతిపెద్ద దేశాలు సంతోషకరమైన దేశాల జాబితాలోని టాప్‌లో చేరలేదని నివేదిక పేర్కొంది. 'టాప్-10లో నిలిచిన నెదర్లాండ్, ఆస్ట్రేలియాలో మాత్రమే జనాభా 15 మిలియన్లకుపైగా ఉంది.. టాప్-20లో ఉన్న కెనడా, యూకేలో 30 మిలియన్లకుపైగా జనాభా ఉన్నారు' అని వ్యాఖ్యానించింది. అఫ్గనిస్థాన్, లెబనాన్, జోర్డాన్‌లో సంతోషం 2006-2010 మధ్య గణనీయంగా తగ్గుతుంటే.. సెర్బియా, బల్గేరియా, లాత్వియాల్లో పెరుగుదల సూచించింది. మూడు సంవత్సరాల వ్యవధిలో సగటు డేటా ఆధారంగా సున్నా నుంచి 10 వరకు హ్యాపీనెస్ స్కోర్‌ను కేటాయిస్తాయి.



జీడీపీ, సామాజిక మద్దతు, వ్యక్తిగత స్వేచ్ఛ,దాతృత్వం, ఆయుర్దాయం, అవినీతి స్థాయిలను జాబితాలో పరిగణనలోకి తీసుకుని ర్యాంకింగ్ ఇస్తారు. ఫిన్లాండ్‌లోని హెల్సింకి యూనివర్సిటీకి చెందిన రిసెర్చర్ జెన్నిఫెర్ డీ పోలో మాట్లాడుతూ... ప్రకృతితో సన్నిహిత సంబంధం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతౌల్యత ఫిన్లాండ్ ప్రజల జీవిత సంతృప్తికి దోహదపడ్డాయని చెప్పారు. 'అదనంగా విజయవంతమైన జీవితం అంటే ఏమిటో మరింత సాధించగల అవగాహన కలిగి ఉండొచ్చు.. ఉదాహరణకు అమెరికాతో పోలిస్తే ఆర్థిక ప్రయోజనం తరుచూ సమానంగా ఉంటుంది' ఆమె చెప్పారు. బలమైన సంక్షేమ సమాజం, ప్రభుత్వ అధికారులపై నమ్మకం, తక్కువ స్థాయి అవినీతి, ఉచిత వైద్యం, విద్య కూడా కీలకమని పేర్కొన్నారు. ఫిన్‌లాండ్ సమాజం విశ్వాసం, స్వేచ్ఛ, ఉన్నత స్థాయి స్వయంప్రతిపత్తితో నిండిపోయింది' అని డి పోలా అన్నారు. ఈ ఏడాది నివేదిక కూడా ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో యువతరం సంతోషంగా ఉన్నారని తెలిపింది. కానీ, ప్రాంతాలవారీగా వ్యత్యాసం ఉందని చెప్పింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో 30 ఏళ్లలోపు యువతలో 2006-10 నుంచి సంతోషం తగ్గిపోగా.. పెద్దవయస్కులు సంతోషంగా ఉన్నారు. దీనికి విరుద్ధంగా మధ్య, తూర్పు ఐరోపాలో అన్ని వయసులవారిలో సంతోషం పెరిగింది. మధ్య ఐరోపాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఐరోపా తప్ప ప్రతి ప్రాంతంలోనూ సంతోషంలో వ్యత్యాసం పెరుగుతోందని, ఇది ఆందోళన కలిగించే పరిణామమని ఆథర్స్ వ్యాఖ్యానించారు.



# కూలిపోయిన బంగారు గని..

తవ్వకాలు జరుపుతుండగా ఒక్కసారి బంగారు గని కూలిపోయి, కార్మికులు అందులో చిక్కుకున్నాడు. ఊహించని ప్రమాదంతో భయాందోళనకు గురైన కార్మికులు... కేకలు వేశాయి. రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. వీరి క్షేమ సమాచారం గురించి తెలియరాలేదు. ఆక్సిజన్ అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. కమ్యూనికేషన్ నెలకొల్పినట్టు మాత్రం తెలిపారు. బంగారు గనుల్లో తవ్వకాలు జరుపుతుండగా ఊహించని ప్రమాదం సంభవించింది.

ఒక్కసారిగా గనులు కూలిపోవడంతో లోపలి 12 మందికిపైగా కార్మికులు చిక్కుకున్నారు. ఈ దుర్ఘటన రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అముర్ ప్రాంతంలో గల జైస్క్ జిల్లాలోని పయనీర్ మైన్ ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో 13 మంది కార్మికులు చిక్కుకుపోయినట్లు వెల్లడించారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వారంతా దాదాపు 410 అడుగుల లోతున చిక్కుకున్నట్టు పేర్కొంది. గని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని వివరింరింది. కమ్యూనికేషన్‌ను పునరుద్ధరించి లోపలి చిక్కుకున్నవారితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పింది. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. లోపలికి ఆక్సిజన్ సరఫరా నిలిచిపోకుండా ఏర్పాట్లు చేసినట్టు రష్యా మీడియా తెలిపింది. కాగా, రష్యాలో అతిపెద్ద బంగారు గనుల తవ్వకాలు నిర్వహించే సంస్థల్లో పయనీర్ మైన్ ఒకటి అని రాయిటర్స్ నివేదించింది. ఇదిలా ఉండగా, గనిలో ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. కానీ, రష్యాలో ఇటువంటి ప్రమాదాలు సర్వసాధారణం. భద్రతాపరమైన చర్యలు తీసుకోకపోవడంతోనే గనులు కూలిపోయిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘించడం వల్లే తాజా ఘటన జరిగినట్టు తెలుస్తోంది. కాగా, గతవారం ఆస్ట్రేలియాలోనూ ఓ బంగారు గని కూలిన ప్రమాదంలో ఒకరు చనిపోగా.. మరో 29 మంది గాయపడ్డారు. లోపలి చిక్కుకున్న వారిని తీసుకొచ్చేందుకు భారీ ఆపరేషన్ చేపట్టారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఇంగువ నీళ్లు తాగితే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది







చెట్టు వేర్ల నుంచి లభించే ఇంగువ జీర్ణ రసాలు ఉత్పత్తి అవడానికి తోడ్పడుతుంది. ఎంజైమ్‌ల చర్యను ప్రభావితం చేస్తుంది. దీంట్లో ఔషధాల గుణాలూ ఎక్కువే. ఇంగువ నీళ్లు తాగితే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది, ఆహారంలోని పోషకాల శోషణకు సహాయపడుతుంది. ఇంగువ నీళ్లు అజీర్తి, కడుపులో మంట, అన్నం సరిగా జీర్ణమవకపోవడం లాంటి సమస్యలు దూరం అవుతాయి. జీవక్రియ ప్రక్రియలకు సహాయపడుతుంది. రోజూ ఇంగువ వాటర్ తాగితే.. జీవక్రియ మెరుగుపడుతుంది, తద్వారా శరీరంలోని కొవ్వు కరుగుతుంది.. జీవక్రియకు మేలు చేస్తుంది.. చెట్టు వేర్ల నుంచి లభించే ఇంగువ జీర్ణ రసాలు ఉత్పత్తి అవడానికి తోడ్పడుతుంది. ఎంజైమ్‌ల చర్యను ప్రభావితం చేస్తుంది. దీంట్లో ఔషధాల గుణాలూ ఎక్కువే. ఇంగువ నీళ్లు తాగితే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది, ఆహారంలోని పోషకాల శోషణకు సహాయపడుతుంది. ఇంగువ నీళ్లు అజీర్తి, కడుపులో మంట, అన్నం సరిగా జీర్ణమవకపోవడం లాంటి సమస్యలు దూరం అవుతాయి. జీవక్రియ ప్రక్రియలకు సహాయపడుతుంది. రోజూ ఇంగువ వాటర్ తాగితే.. జీవక్రియ మెరుగుపడుతుంది, తద్వారా శరీరంలోని కొవ్వు కరుగుతుంది.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. ఇంగువలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియ వ్యాధులు, ఊబకాయంతో సంబంధం ఉన్న వాపును తగ్గించడానికి తోడ్పడు తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది, అనారో గ్యాల ముప్పు తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం, ఇంగువ రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేయవచ్చు. ఇంగువ నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఆకలి కోరికలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

ఎలా తయారు చేసుకోవాలి.. ఇంగువ వాటార్ తయారు చేయడానికి ముందుగా గ్లాస్ నీళ్లను ఐదు నిమిషాల పాటు మరిగించండి. ఆ తర్వాత చిటికెడు ఇంగువ వేయండి. దీన్ని కొంతసేపు అలానే ఉంచి.. ఫిల్టర్ చేసి ఇంగువ నీళ్లు తాగండి. మీకు కావాలనుకుంటే నిమ్మరసం, తేనె యాడ్ చేసుకోవచ్చు.

# ఎమోషనల్లీ స్ట్రాంగ్‌గా ఉన్నారో లేదో..








మానసికంగా దృఢంగా ఉంటేనే మంచి నిర్ణయాలు తీసుకోగలం. ఎలాంటి సమస్యలొచ్చినా ముందుకెళ్ళగలం. అందరూ మానసికంగా దృఢంగా ఉండరు. దీని వల్లే చాలా సమస్యలొస్తాయి. మరి ఎమోషనల్లీ స్ట్రాంగ్‌గా ఉన్నారో లేదో ఎలా తెలుసుకోవాలో ఇప్పుడు చూడండి. మీ గురించి మీకు కచ్చితమైన అవగాహన ఉందో లేదో తెలుసుకోండి. ఏ విషయాలు మీకు కోపం తెప్పిస్తాయి. మీ భావోద్వేగాలు ఎలా ఉంటాయి? మానసికంగా ఎలా ఉన్నారో తెలుసుకోండి. సొంత పనులపై అవగాహన ఉండడం, సరైన వ్యక్తిని ఎంచుకోవడం, ఇబ్బందులు రాకుండా తప్పించుకోవడం వంటివి తెలిసి ఉంటారు. పరిస్థితులకి తగ్గట్టు.. ఇది ప్రతిఒక్కరూ చేయరు. ఏ పరిస్థితుల్లో ఉన్నా మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండి పరిస్థితిని అర్థం చేసుకుని





ఆలోచనలు తీసుకుంటారు. అలాగే, ఎక్కువ ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకుంటారు. ఇది సమస్యలు సాల్వ్ చేయడానికి, కొత్త విషయాలని అర్థం చేసుకోవడానికి హెల్ప్ చేస్తుంది.

వదులుకోవడం.. కొన్ని పరిస్థితుల్లో మనం ఏం చేయలేమనుకుంటే దానిని వదులుకోవడానికి కూడా వెనుకాడరు. వదులుకోవడం వల్ల వచ్చే ప్రతి ప్రాబ్లమ్‌ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారు. ఇది వారికి గొప్ప సక్సెస్. అలాగే వారు ఎవరినైనా అర్థం చేసుకోగలరు. చాలా మందికి ఇతరులని అర్థం చేసుకోవడం కష్టం. కానీ, ఇతరులు భావాలను అర్థం చేసుకోవడం, వారికి అవసరమైన సాయాన్ని అందించడం ఎమోషనల్లీ స్ట్రాంగ్‌గా ఉన్నవారు చేస్తారు. ఎవరైనా ఏమైనా సాధిస్తే వారిని అప్రిషియేట్ చేస్తారు. ప్రతి ఒక్కరి విషయంలోనూ పాజిటీవ్‌గా ఉంటారు. తమ చుట్టూ ఉన్నవారికి సపోర్ట్ ఇస్తారు. సొంతంగా స్టాండ్ తీసుకుంటారు. కచ్చితమైన అభిప్రాయాలను కలిగి ఉంటారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అభిప్రాయాలను మార్చుకోరు.

# వాము ఆకులని నమిలి తింటే...







వాము ఆరోగ్యానికి ఎంత మంచిదో.. వాము ఆకులు అంతేకంటే ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇందులో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీంతో బాడీలో రక్తహీనత దూరమవుతుంది. వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.

కిడ్నీ రాళ్ళు.. ఈ ఆకులు తింటే ట్యాక్సిన్స్ శరీరం నుండి బయటికి వెళ్తాయి. అందుకోసం ఈ ఆకులని తేనె, వెనిగర్‌తో కలిపి తీసుకోవచ్చు. కిడ్నీల్లో రాళ్ళ సమస్య తగ్గుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది.

నోటి దుర్వాసన.. వాము ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోటి ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఈ ఆకులని నమిలితే నోటిలోని బ్యాక్టీరియా తగ్గుతుంది. కావిటీస్, నోటి దుర్వాసన, ఇతర నోటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

రక్తహీనత దూరం.. చాలా మంది ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఈ ఆకులని తింటే ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనత దూరమవుతుంది. దీనికోసం జ్యూస్‌లా కూడా తీసుకోవచ్చు.

పీరియడ్స్ టైమ్‌లో నొప్పి.. పీరియడ్స్ టైమ్‌లో నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని తగ్గించడంలో వాము ఆకులు హెల్ప్ చేస్తాయి. వీటిని తింటే పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి తగ్గుతుంది.

జీర్ణసమస్యలు.. కొన్ని అధ్యయనాలు ప్రకారం, వాము ఆకులని తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులో యాంటీ యాసిడ్ లక్షణాలు గుణాలు ఉన్నాయి. దీని వల్ల కడుపు నుండి అదనపు ఆమ్లాన్ని తగ్గించి అసిడిటీ, గుండెల్లో మంటని తగ్గిస్తుంది.

కఫం దూరం.. చలికాలం, వర్షాకాలంలో చాలా మందికి జలుబు, దగ్గు వస్తుంటుంది. దీని కారణంగా కఫం వస్తుంటుంది. అయితే, వాము ఆకులని నమిలి తినడం వల్ల దగ్గు, జలుబు కాకుండా శ్వాస కోశ సమస్యలు కూడా దూరమవుతాయి. శ్లేష్మం దూరమవుతుంది.

వాము ఆకులోని పోషకాలు.. వాము ఆకుల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్స్, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఈ ఆకులని రెగ్యులర్‌గా తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

బరువు తగ్గడం.. ఈ ఆకుల్లో కేలరీలు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల బరువు తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఈ ఆకులని నమిలి తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. బరువు కంట్రోల్ అవుతుంది.

# గోర్లపై తెల్లగా మారాలంటే..








ఆరోగ్యంగా, పొడుగ్గా ఉండే గోర్లంటే అందరికీ ఇష్టమే. వీటి కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. గోర్లు పొడుగ్గా చాలా మందికే పెరుగుతాయి. కానీ, మనం రోజూ చేసే పనుల వల్ల నల్లగా మారతాయి. అలాంటి గోర్లను తెల్లగా మార్చాలంటే కొన్ని హెల్ప్ చేస్తాయి.

టూత్‌పేస్ట్.. టూత్‌పేస్ట్‌తో మీ గోర్లని సున్నితంగా స్క్రబ్ చేయండి. వైట్ టూత్‌పేస్ట్ మీ గోర్లపై మరకలు ఈజీగా పోతాయి. కాబట్టి, దీనిని అప్లై చేయండి. వీటితో పాటు మీ గోర్లని మరకలని తగ్గించేందుకు మీరు సిగరెట్ తాగడం తగ్గించాలి. గ్లౌజెస్ వేసుకోవడం తగ్గించాలి. కొన్ని జెల్స్ రాయొచ్చు.

లెమన్ సాల్ట్.. నిమ్మ, ఉప్పు కలిపి స్క్రబ్ చేయడం వల్ల కూడా గోర్లు తెల్లగా మారతాయి. అందుకోసం ముందుగా సమాన భాగాల్లో నిమ్మరసం, ఉప్పు కలిపి పేస్టులా చేసి గోర్లపై రాయండి. కాసేపు ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి. దీంతో గోర్లు తెల్లగా మారతాయి.

బేకింగ్ సోడా.. హైడ్రోజన్ పెరాక్సైడ్, బేకింగ్ సోడాని రెండింటిని కలిపి పేస్ట్‌లా చేయండి. దానిని కాటన్ సాయంతో గోర్లపై అప్లై చేసి బాగా రుద్దండి. 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.










టీట్రీ ఆయిల్.. టీట్రీ ఆయిల్‌ని కొద్దిగా తీసుకుని గోర్లపై వేసి స్క్రబ్ చేయండి. ఇలా మీకు వీలున్నంత సేపు చేసి క్లీన్ చేయండి. రెగ్యులర్‌గా చేస్తే ఉపయోగం ఉంటుంది.

వైట్ వెనిగర్.. గోరువెచ్చని నీటిలో ఓ టీస్పూన్ వైట్ వెనిగర్ వేయండి. అందులో గోర్లని ఉంచి నాననివ్వండి. ఇప్పుడు శుభ్రమైన టవల్‌తో తుడవండి. చివర్లో లోషన్ రాయండి.

స్క్రబ్.. అదే విధంగా, గోర్లని ఎప్పటికప్పుడు స్క్రబ్ చేయాలి. దీంతో మరకలు మాయమవుతాయి. ఇందుకోసం నెయిల్ పాలిష్ న్యూట్రలైజర్‌ని వాడండి. తర్వాత, నెయిల్ స్క్రబ్ బ్రష్‌ని వాడి మీ గోర్లపై మరకల్ని దూరం చేయొచ్చు. అసిటోన్‌లో నానబెట్టిన కాటన్ ప్యాడ్‌తో మీ గోళ్ళని క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా, నిమ్మరసం..

గోర్లని తెల్లగా చేయడంలో బేకింగ్ సోడా, నిమ్మరసం చాలా బాగా పనిచేస్తాయట. సో అందుకోసం బేకింగ్ సోడా, నిమ్మరసం కలిపి పేస్టులా చేయాలి. దీనిని గోర్లపై 30 సెకన్ల పాటు రుద్దండి. తర్వాత ఓ 10 నిమిషాల పాటు ఉంచి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి.

# కిచెన్ సామాన్లతో అడుకుంటుంటే అడ్డుపడుతున్నారా..?



ఇంట్లో చంటి పిల్లలు ఉంటే.. ఇల్లు ఇల్లులా ఉండదు. ఇక పాకుతుండే, నడిచే పిల్లలు ఉంటే.. చిందరవందరగా ఉంటుంది. ఇల్లాంతా బొమ్మలు, కిచెన్ సామాన్లు, బుక్స్, కూరగాయలు పరిచేసి ఉంటాయి. పిల్లలకు ఆడుకోవడానికి ఎన్ని బొమ్మలున్నా.. కిచెన్ సామాన్లు కనిపిస్తే వదిలిపెట్టరు. ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలతో నానా రచ్చ చేస్తుంటారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలు కిచెన్ సామాన్లు, కూరగయాలతో అడుకుంటుంటే, వాళ్ల నుంచి అవి బలవంతంగా లాగేసుకుంటూ ఉంటారు. వాళ్ల చేతికి బొమ్మలు తీసుకొచ్చి ఇస్తుంటారు. అయితే, పిల్లలను కిచెన్ సామాన్లతో అడుకోనివ్వాలని ప్రముఖ డాక్టర్ ఛాయా షా అన్నారు. పిల్లలను బొమ్మలకు బదులుగా, కిచెన్ సామాన్లతో ఎందుకు ఆడుకోనివ్వాలో ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో వివరించారు. పిల్లలు కిచెన్ సామాన్లతో ఆడితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో తెలిపారు.

వారిలో కమ్యూనికేషన్‌స్కిల్స్‌పెరుగుతాయి.. పిల్లలు.. కిచెన్‌సామాన్లు, గిన్నెలు, ప్లేట్లతో ఆడుకుంటే వారిలో కమ్యూనికేషన్, లాంగ్వేజ్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని డాక్టర్‌ఛాయ అన్నారు. అంటే, పిల్లలు త్వరగా మాట్లాడటం నేర్చుకుంటారు, ఎక్కువ పదాలను తెలుసుకుంటారు. మీ చిన్నారి ఇంకా మాట్లాడం స్టార్ట్‌చేయకపోతే.. వాళ్లకు మాటలు త్వరగా నేర్పించాలనుకుంటే వాళ్లు ఆడుకోవడానికి కిచెన్‌సామాన్లు ఇచ్చేయండి. పాత్రలతో ఆడుకోవడం ద్వారా పిల్లవాడు వాటి పేర్లను కూడా నేర్చుకుంటాడని డాక్టర్ షా చెప్పారు. కూజా, జగ్, చెంచా వంటి అనేక పదాలను మాట్లాడటం నేర్చుకుంటాడు.

మోటార్‌స్కిల్స్‌పెరుగుతాయి.. చిన్నారులు కిచెన్‌పాత్రలు, గిన్నెలతో ఆడుకుంటే వారిలో మోటార్‌స్కిల్స్‌పెరు గుతాయి. ప్రకారం, చక్కటి మోటార్‌స్కిల్స్‌అంటే.. మన చేతులు, మణికట్టులోని చిన్న కండరాలను కదిలించే సామర్థ్యం పెరుగుతుంది. మీ చిన్నారిలో మోటర్‌నైపుణ్యాలు పెరుగుపరచడం చాలా ముఖ్యం. చిన్నారి.. పాత్రలు, స్పూన్లు, ప్లేట్లు వంటి వివిధ ఆకృతుల పాత్రలను పట్టుకున్నప్పుడు, అది అతని చేతి, వేళ్లు, మణికట్టులోని చిన్న కండరాలు అభివృద్ధి చెందడానికి సహాయపడతాయి.








చదువులో సహాయపడతాయి.. చిన్నపిల్లలు కిచెన్‌సామాన్లు, గిన్నెలతో అడుకుంటే.. అది వారి చదువులోని సహాయపడుతుందని డాక్టర్‌ఛాయా అన్నారు. పిల్లలు సైన్స్, ఫిజిక్స్, మ్యాథ్స్‌వంటి సబ్జెక్ట్‌స్కిల్స్‌ను నేర్చుకుంటారు. కాబట్టి, మీ పిల్లవాడు పెద్దయ్యాక చదువులో ముందు ఉండాలనుకుంటే, పసి వయస్సులో వారిని కిచెన్‌పాత్రలతో ఆడుకోనివ్వండి.

ఇంద్రియాలు అభివృద్ధి చెందుతాయి.. చిన్నారులు కిచెన్‌సాన్లతో అడుకుంటే.. వారిలో ఇంద్రియాలు అభివృద్ధి చెందుతాయని డాక్టర్‌షా అన్నారు. చూడటం, వినడం, తాకడం, రుచి చూడటం, వాసన చూడటం లాంటివి త్వరగా అభివృద్ధి చెందుతాయి. మనం మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తెలుసుకోగలుగుతాం. పిల్లలు వివిధ పాత్రలు, మెటల్, ప్లాస్టిక్ లేదా ఉక్కు వంటి లోహాలను తాకినప్పుడు, అది వారిలో ఇంద్రియ అభివృద్ధికి సహాయపడుతుంది.

# ప్రతి సంవత్సరం.. చేయించుకోవాలి..!









రక్తహీనత, ఇన్ఫెక్షన్లు, విటమిన్ల లోపం, కొలెస్ట్రాల్ స్థాయిలను గుర్తించడానికి బ్లడ్ టెస్ట్ కచ్చితంగా వంటి తీవ్ర పరిస్థితులను గుర్తించడానికీ.. రక్త పరీక్ష ఉత్తమ మార్గం. బ్లడ్ టేస్ట్ అనారోగ్యాలను గుర్తించడానికే కాదు.. శరీరంలో జరిగే అనేక మార్పులను తెలుసుకోవడానికీ సహాయపడుతుంది. అందుకే, మన హెల్త్ ట్రాక్ చేయడానికీ డాక్టర్స్ బ్లడ్ టెస్ట్ ప్రిస్క్రైబ్ చేస్తూ ఉంటారు. అయితే, కొన్ని బ్లడ్ టెస్ట్‌లు ప్రతి ఏడాదీ కచ్చితంగా చేయించుకోవాలని నిపుణులు అంటున్నారు.

లిపిడ్ ప్యానల్ బ్లడ్ టెస్ట్.. రెండు రకాల కొలెస్ట్రాల్ స్థాయిలను గుర్తిస్తుంది. అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా లేదా మంచి కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ మన రక్తం నుంచి హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. లివర్ వాటిని వ్యర్థాలుగా విభజించడానికి సహాయపడు తుంది. మంచి కొలెస్ట్రాల్ ధమనులలో ఫలకాన్ని కరిగిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. లిపిడ్ ప్యానల్ టెస్ట్ చేయించుకోవడానికి.. 8 గంటల పాటు ఉపవాసం ఉండాలి. థైరాయిడ్ గ్రంథి థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ ట్రైయోడోథైరోనిన్ నిర్దిష్ట హార్మోన్లను ఎలా ఉత్పత్తి చేస్తుందో, వాటికి ఎలా స్పందిస్తుందో తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

# హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత!

## ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం!




**న్యూఢిల్లీ, మే 28 :** ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధి మరోసారి రణక్షేత్రంగా మారింది. ఇరాన్ సైనిక చర్యలను అడ్డుకునేందుకు మెరుపు దాడులు నిర్వహించింది అమెరికా. బుధవారం అర్ధరాత్రి అత్యంత కీలకమైన స్థావరాలపై డ్రోన్లతో విరుచుకుపడింది. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలో ని ఇరాన్ నియంత్రణ కేంద్రమే లక్ష్యంగా జరిగిన ఈ దాడులు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితిని మరింత పెంచుతూ అమెరికా సైన్యం ఇరాన్ భూభాగంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ ప్రయోగించిన నాలుగు వన్‌వే అటాక్ డ్రోన్లను అమెరికా సెంట్రల్ కమాండ్ దళాలు గాలిలోనే అడ్డుకుని ధ్వంసం చేశాయి. దీనికి కొనసాగింపుగా, ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నౌకాశ్రయ నగరం సమీపంలో ఉన్న ఒక గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై అమెరికా క్షిపణి దాడులు చేసింది. ఈ దాడుల వల్ల ఐదో డ్రోన్ ప్రయోగాన్ని అమెరికా అడ్డుకోగలిగింది. ఈ దాడులు కేవలం ఆత్మరక్షణ కోసం చేసినవని అమరికా స్పష్టం చేసింది. అమెరికా అధికారుల కథనం ప్రకారం బంద్ అబ్బాస్ సమీపంలోని ఆ కేంద్రం నుంచి అమెరికా నౌకలపై మరిన్ని డ్రోన్లను ప్రయోగించేందుకు ఇరాన్ సిద్ధమమవుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణించే వాణిజ్య నౌకలకు, అమెరికా సైనిక బలగాలకు ఈ కేంద్రం వల్ల తీవ్రమైన ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో ముందస్తు జాగ్రత్తగా ఈ డిఫెన్సివ్ స్ట్రైక్స్ నిర్వహించినట్టు వైట్ హౌస్ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో బందర్ అబ్బాస్ ప్రాంతంలో భారీ పేలుళ్లు జరిగాయి. అమెరికా క్షిపణులు ఇరాన్ సైనిక మౌలికసదుపాయాలను తాకగానే ప్రాంతంలోని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. కనీసం మూడు భారీ పేలుళ్లు జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్ పూర్తి చేసిందని, దీని వల్ల డ్రోన్ల ముప్పు తొలగిపోయిందని ప్రకటించాయి. ఈ దాడులు జరుగుతున్న టైంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ఫ్రీఫాల్లో ఉందని, అక్కడ ద్రవ్యోల్బణం 250 శాతానికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత బలహీన స్థితిలో ఉందని, వారు శాంతి చర్చల కోసం తహతహలాడుతున్నారని ట్రంప్ అభిప్రాయపడ్డారు.చర్చల పేరుతో ఇరాన్ చేస్తున్న ప్రచారాన్ని ట్రంప్ ఖండించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను నియంత్రించేదుకు ఒమన్, ఇరాన్ మధ్య ఒప్పంద కుదిరిందన్న వార్తలను వైట్ హౌస్ తోసిపుచ్చింది. అటువంటి మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ఏదీ లేదని, అది కేవలం కల్పితమని స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి ఒక అంతర్జాతీయ జలమార్గమని, దానిపై ఏ ఒక్క దేశం నియంత్రణను అమెరికా అంగీకరించబోదని ట్రంప్ కచ్చితమైన హెచ్చరికలు జారీ చేశారు. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా బాధ్యత వహిస్తుంది. ఇక్కడ చిన్నపాటి ఉద్రిక్తత తలెత్తినా అది అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గత మూడు నెలలుగా కొసాగుతున్న ఈ ఘర్షణల వల్ల ఇప్పటికే ఇంధన ధరలు పెరిగాయి. ఈ ఘర్షణలు ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు నిత్యకృత్యమయ్యాయి. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ప్రస్తుతం నామమాత్రంగానే కనిపిస్తోంది. మరోవైపు ప్రపంచ రాజకీయ చదరంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈసారి ఒమన్‌ను టార్గెట్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రపంచ చమురు సరఫరాలకు అత్యంత కీలకమైన హోర్మూజ్ జలసంధిపై పట్టుకోసం ఏ దేశమైనా ప్రయత్నిస్తే వారిని ఉఫ్ అని ఊదేస్తామంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ సమాజంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వివాదం కేవలం సముద్ర జలాలకే పరిమితం కాలేదు. పశ్చిమాసియాలో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరాలంటే గల్ఫ్ దేశాలు కచ్చితంగా అబ్రహం ఒప్పందాన్ని చేర్సాల్సిందేనంటూ కండిషన్ పెట్టారు. వారు మాకు బాకీ పడి ఉన్నారు అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అమెరికా విదేశాంగ విధానంలో రాబోయే పెను మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి. మే 28న జరిగిన కేబినెట్ సమావేశంలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిని ఇరాన్, ఒమన్ కలిసి ఉమ్మడిగా నియంత్రించే ప్రతిపాదన వ్యవస్థ గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన అత్యంత కఠినంగా స్పందించారు. హోర్ముజ్ అనేది అంతర్జాతీయ జలక్షేత్రం. దీనిని ఎవరూ తమ గుప్పిట్లో ఉంచుకోలేరు. ఒమన్ కూడా మిగిలిన దేశాల్లానే ప్రవర్తించాలి. లేదంటే మేం వారిని తుడిచిపెట్టేయాల్సి వస్తుంది అని నేరుగా హెచ్చరించారు. మరోవైపు ఇరాన్ వ్యవహారంలో ట్రంప్ ఒక వ్యూహాత్మక లింక్ పెట్టారు. సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్తాన్, టర్కీ వంటి దేశాలు ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణీకరించే అబ్రహం ఒప్పందాలపై సంతకం చేస్తేనే ఇరాన్‌తో ఏదైనా డీల్ కుదురుతుందని ఆయన స్పష్టం చేశారు. దీని వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి ప్రపంచంలోని మొత్తం చమురు వాణిజ్యంలో సుమారు 20-30 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతోంది. దీనిపై ఇరాన్ లేదా ఇతర దేశాల పట్టు పెరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అమెరికా చేతుల్లో ఉండదు. తన మొదటి పదవీ కాలంలో ఇజ్రాయెల్- అరబ్ దేశాల మధ్య కుదిర్చిన అబ్రహం ఒప్పందాలను ట్రంప్ తన గొప్ప విజయంగా భావిస్తారు. ఇప్పుడు దీనిని పాకిస్తాన్, టర్కీ వంటి దేశాలకు కూడా విస్తరించడం ద్వారా ఇరాన్‌ను ఒంటరి చేయాలనేది ఆయన ప్లాన్. ఇరాన్‌పై ఒత్తిడి, సైనిక ఒత్తిడిని పెంచడం ద్వారా తమ అణ్వాయుధ కార్యక్రమాలను విడిచిపెట్టేలా చూడటమే అంతిమ లక్ష్యం. ట్రంప్ తన ప్రత్యేక దూతలు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లను ఇప్పటికే రంగంలోకి దించారు. రాబోయే కొద్ది నెలల్లో గల్ఫ్ దేశాలపై ఈ ఒప్పందాల కోసం తీవ్రమైన ఒత్తిడి రానుంది. ముఖ్యంగా సెప్టెంబర్ 2025 నాటికి ఈ ప్రాంతంలో కొత్త పన్ను విధానాలు, రక్షణ ఒప్పందాలు అమల్లోకి రానున్న వేళ ఈ లోపే ప్రపంచ కూటమి ఏర్పాటు చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. హోర్ముజ్ జలసంధిలో స్వల్ప ఉద్రిక్తత తలతెత్తినా పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ ధరలు పెరగడం చూస్తూనే ఉన్నాం. సౌదీ అరేబియా ఇప్పటికే పాలస్తనా దేశం ఏర్పడితే ఇజ్రాయెల్ దేశంతో ఒప్పందం చేసుకుంటామని చెబుతోంది. పాకిస్తాన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఇప్పుడు ట్రంప్ హెచ్చరికలతో ఈ దేశాలు తమ నిర్ణయాలను మార్చుకుంటాయా లేదా అమెరికాపై ఎదురుతిరుగుతాయా అనేది ఆసక్తిగా మారింది. తుడిచిపెట్టేస్తాం అంటూ చేసిన హెచ్చరిక బెదిరింపులేనా లేదా నిజంగానే సైనిక చర్యల ఉంటుందా అనే భయాందోళన ప్రపంచవ్యాప్తంగా మొదలైంది.

## ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు

- అన్ని శాఖల లబ్ధిదారుల డేటా సమీకరణ
- పారదర్శక సేవలకు ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ




**హైదరాబాద్, మే 28 :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ దేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డా రు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వ ర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలన్నారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశిం చారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ ఉండాలని సీఎం సూచించారు ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డ్ తో లింక్ చేయాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నైపుణ్యాభి వృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్ట్‌లు, వీసాల జారీకి సంబంధిం చిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మధుబని రైల్వే స్టేషన్‌లో ప్రమాదం

### బోగీలో చెలరేగిన మంటలు

**పాట్నా, మే 28 :** బీహార్ మధుబని రైల్వే స్టేషన్‌లో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జయనగర్-ఉద్నా అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రైలు అగ్నిప్రమాదానికి గురైంది. ఓ ఖాళీ బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే బోగీ మొత్తం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్లాట్‌ఫామ్ నంబర్-3పై షంటింగ్ పనుల నిమిత్తం రైలు నిలిచి ఉన్న సమయంలో ప్రమాదం జరిగింది. దీంతో అధికారులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మధుబని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో భయాందోళనలు నెలకొన్నాయి. రైల్వే సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సుమారు పది అగ్నిమాపక వాహనాలు రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాయి. గంటపాటు శ్రమించి వారు మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంపై సమస్తిపూర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ జ్యోతి ప్రకాశ్ మిశ్రా స్పందించారు. రైల్వే యంత్రాంగం ప్లాట్‌ఫామ్ ప్రాంతాన్ని ఖాళీ చేయించి విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో అసాంఘిక శక్తుల ప్రమేయంపైనా ఆరా తీస్తున్నట్లు జ్యోతి ప్రకాశ్ మిశ్రా చెప్పారు.



## నాలుగు రాష్ట్రాలకు బిజెపి అధ్యక్షుల నియామకం

**న్యూఢిల్లీ, మే 28 :** భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది. ఈ మేరకు గురువారం పంజాబ్, హరియాణా, ఢిల్లీ, త్రిపుర రాష్ట్ర విభాగాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ వివరాలు వెల్లడించింది. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రాను నియమించింది. పంజాబ్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కేవల్ సింగ్ ధిల్లాన్ పేరును ప్రకటించింది. హరియాణా అధ్యక్షురాలిగా అర్చనా గుప్తాను, త్రిపుర బీజేపీ అధ్యక్షుడిగా అభిషేక్ దేబ్‌రాయ్‌ను నియమించింది. తొలిసారి ఎంపీ అయిన హర్ష్ మల్హోత్రాకి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది. ప్రస్తుతం ఆయన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. తూర్పు ఢిల్లీ నియోజకవర్గానికి హర్ష్ మల్హోత్రా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దేశ రాజధానిలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేందుకు మల్హోత్రాను అధ్యక్షుడిగా ప్రకటించారు.

## త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

### కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, మే 28 :** ఎన్సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

## పునర్వినియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ పరీక్షను విజయవంతం

### అబ్యోమ్ స్పేస్‌టెక్, స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన

**హైదరాబాద్, మే 28 :** భారత అంతరిక్ష పరిశోధన రంగంలో హైదరాబాద్ మరోసారి సత్తా చాటింది. నగరానికి చెందిన అబ్యోమ్ స్పేస్ టెక్ అండ్ డిఫెన్స్ స్టార్టప్, దేశంలోనే తొలి పూర్తి స్థాయి స్వదేశీ పునర్వినియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ క్వాలిఫికేషన్ టెస్ట్ క్యాంపెయిన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మే 27 బుధవారం నాడు మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లాలోని శామీర్‌పేటలో ఉన్న కంపెనీకి చెందిన కమర్షియల్ టెస్ట్ ఫెసిలిటీ వద్ద ఈ పరీక్షలు జరిగాయి. సాధారణంగా రాకెట్ ఇంజిన్లను ఒకసారి వాడిన తర్వాత అవి పనికిరాకుండా పోతాయి. కానీ, అబ్యోమ్ స్పేస్ టెక్ అభివృద్ధి చేసిన ఈ ఇంజిన్ మళ్లీ మళ్లీ వాడుకోవడానికి వీలుగా రూపొందించారు. ఈ స్టార్టప్ తన సొంత సాంకేతికతతో, ఎవరి సాయం లేకుండా ఫ్లైట్ రెడీ క్రయోజెనిక్ ఇంజిన్, హోప్ వీటీవీఎల్ పునర్వినియోగ రాకెట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ మైలురాయిని అధిగమించింది. పునర్వినియోగ రాకెట్ల వల్ల అంతరిక్ష ప్రయోగాల వ్యయం భారీగా తగ్గుతుంది. ఇంజిన్ సిస్టమ్స్, కంట్రోల్ ఆర్కిటెక్చర్, డేటా సేకరణ వ్యవస్థలు ఇలా అన్నీ మన దేశంలోనే, అబ్యోమ్ శాస్త్రవేత్తల చేతుల్లోనే రూపొందాయి. విదేశీ సాంకేతికతపై ఆధారపడాల్సిన అవసరం తప్పింది. ఇది కేవలం పౌర అవసరాలకే కాకుండా రక్షణ రంగంలో కూడా వ్యూహాత్మక ప్రయోజనాలను అందిస్తుంది. బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్‌లోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లో ఈ స్టార్టప్ రూపుదిద్దుకుంది. కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో జైనల్ అబిదీన్ తెలిపిన వివరాల ప్రకారం ఇది కేవలం ఒక ఇంజిన్ పరీక్ష మాత్రమే కాదని, భారత్‌లో స్వదేశీ పునర్వినియోగ ప్రొపల్షన్ వ్యవస్థ నిర్మాణానికి ఇది బలమైన పునాది అని అన్నారు.

## ఎకరం రూ.237 కోట్లు

### రాయదుర్గంలో రియల్ సంచలనం

**హైదరాబాద్, మే 28 :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారుతున్న భాగ్యనగరం తన రికార్డులను తానే తిరగరాస్తోంది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ-వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది. రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.

## వాహనాలను మాయం చేసే ముఠా అరెస్టు!

**హైదరాబాద్, మే 28 :** హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు కునుకులేకుండా చేస్తున్న ఒక భారీ అంతర్రాష్ట్ర ముఠా ఆగడాలను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అడ్డుకున్నారు. పక్కా ప్లానింగ్‌తో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భారీ వాణిజ్య వాహనాలను మాయం చేస్తున్న ఈ ముఠా నెట్‌వర్క్ హర్యానా నుంచి మహారాష్ట్ర వరకు విస్తరించి ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు కీలక నిందితులు చిక్కారు. మావల బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు సాధారణంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో తెల్లటి టయోటా ఎటియోస్ కారు అనుమానాస్పదంగా కనిపించింది. పోలీసులను చూడగానే ఆ కారులో ఉన్న వారు పరారయ్యేందుకు ప్రయత్నించారు. అయితే అప్రమత్తమైన పోలీస్ బృందం వారిని వెంబడించి ముగ్గురును అదుపులోకితీసుకున్నారు. వారిని విచారిస్తే దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ వాహనాల చోరీల వెనుక ఉన్న అసలు రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన నిందితులు అంతరాష్ట్ర నేరాల్లో ఆరితేరిన వారు. హర్యానాకు చెందిన సలీం వృత్తిరీత్యా ట్రక్ డ్రైవర్. హైవేలపై వాహనాల కదలికలపై ఇతనికి పూర్తి అవగాహన ఉంది. రెండో వ్యక్తి నఫీస్ ఖాన్. హర్యానాలోని మేవాత్ జిల్లాకు చెందిన ఇతను కూడా ట్రక్ డ్రైవరే. భారీ వాహనాలను సులువుగా నడపడంలో దిట్ట. ఇంతియాజ్ మూడోవాడు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన మెకానికక్ తమ వద్ద ఉన్న టయోటా కారులో వివిధ రాష్ట్రాల హైవేలపై తిరుగుతూ పెట్రోల్ బంకులు, లేదా నిర్మానుష్య ప్రాంతాల్లో పార్క్ చేసిన ఐషర్, టిప్పర్ వంటి భారీ వాహనాలను లక్ష్యంగా చేసుకుంటారు. మెకానిక్ సహాయంతో వాహనం తలుపు గ్లాస్ పగులగొట్టి స్టీరింగ్ లాంగ్ విరగ్గొడతారు. దొంగలించిన వాహనాన్ని కేవలం గంటల వ్యవధిలోనే విడిభాగాలుగా విడగొట్టేస్తారు. ఆ భాగాలను విడివిడిగా అమ్మేస్తారు. ఆనవాళ్లు దొరక్కుండా చేస్తారు. నిందితుల నుంచి ప్రస్తుతం టయోటా కారుతోపాటు మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

### కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం

**న్యూఢిల్లీ, మే 28 :** సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, మే 28 :** అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ ధరలు పడిపోవడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో భారత మార్కెట్‌లో పసిడి ధరలు దిగివచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు పుంజుకుంటున్నాయి. దీంతో బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,060గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2230 మేర తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,43,050గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2050 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా భారీ తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు పదివేల రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,85,000గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,000గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,85,000గా, బెంగళూరులో రూ.2,75,000గా ఉంది.








## ఈక్విటీలపై ఎల్‌టీసీజీని రద్దు చేయాలి

### కేంద్రానికి విజయ్ కేడియా వినతి

లిస్టెడ్ ఈక్విటీల్లో పెట్టుబడులపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను విధింపు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ మదుపరి విజయ కేడియా ఈ అంశాన్ని తాజాగా లేవనెత్తారు. క్యాపిటల్ మార్కెట్ బలోపేతానికి ఈ లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పన్నును పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ఆర్థిక మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. భారత్‌లో ప్రపంచస్థాయి కంపెనీలు రూపుదిద్దుకోవాలంటే దీర్ఘకాలిక పెట్టుబడులు అవసరం అని విజయ్ కేడియా అభిప్రాయపడ్డారు. ఎల్‌టీసీజీ పన్నును రద్దు చేస్తే దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు గొప్ప ప్రోత్సాహం ఇచ్చినట్లు అవుతుందన్నారు. ప్రస్తుత పన్ను విధానం స్వల్పకాలిక స్పెక్యులేటివ్ ట్రేడింగ్, దీర్ఘకాలిక పెట్టుబడులకు మధ్య వ్యత్యాసాన్ని సరిగ్గా గుర్తించలేకపోతోందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక మదుపరి కేవలం మార్కెట్ లావాదేవీల్లో పాల్గొనే వ్యక్తి మాత్రమే కాదని, దేశ సంపద సృష్టిలో భాగస్వామి అని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక కంపెనీ వృద్ధి చెందే క్రమంలో ప్రభుత్వం ఇప్పటికే కార్పొరేట్ పన్ను, జీఎస్టీ, ఉద్యోగుల నుంచి ఆదాయపు పన్ను, కస్టమ్స్ డ్యూటీలు, స్టాంప్ డ్యూటీల రూపంలో భారీగా ఆదాయాన్ని సమకూర్చుకుంటోందని విజయ్ కేడియా అన్నారు. కాబట్టి ఆ కంపెనీల్లో పెట్టుబడులపై మళ్లీ లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై పన్ను వేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజలు తమ పొదుపు మొత్తాలను బంగారం వంటి వాటిల్లో కాకుండా ఉపాధిని సృష్టించే, దేశ సంపదను పెంచే ఉత్పాదక వ్యాపారాలవైపు మళ్లించేలా పన్ను విధానాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. అప్పుడే ప్రపంచస్థాయి కంపెనీలు అవతరిస్తాయన్నారు. ఎల్‌టీసీజీ 2004 వరకు ఉండేది. అప్పట్లో దాన్ని రద్దు చేశారు. 2018లో తిరిగి తీసుకొచ్చారు. 2024 నుంచి మూలధన లాభాలపై 12.5 శాతం (రూ.1.25 లక్షల వరకు మినహాయింపు) పన్ను వర్తిస్తోంది.



## వేలంలోకి వైభవ్ సూర్యవంశీ..!

### రూ.30 కోట్లు చెల్లిస్తానన్న సెహ్వాగ్

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 29 బంతుల్లోనే 5 ఫోర్లు, 12 సిక్సులు బాది 97 పరుగులు చేశాడు. ఈ సంచలన ఇన్నింగ్స్‌తో ఐపీఎల్‌లో ఒక సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా క్రిస్ గేల్ (59) పేరిట ఉన్న రికార్డును వైభవ్ (65) బ్రేక్ చేశాడు. ఈ నేపథ్యంలో మాజీ ఆటగాళ్లు వైభవ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఎలిమినేటర్ మ్యాచ్ సందర్భంగా వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్ కామెంటెటరీ చేశారు. వీరి మధ్య వైభవ్ టాపిక్ వచ్చింది. ఒకవేళ సూర్యవంశీ వేలంలోకి వస్తే ఎంత డబ్బు చెల్లిస్తారని సెహ్వాగ్‌ని హర్భజన్ అడిగాడు. సెహ్వాగ్ ఏ మాత్రం ఆలోచించకుండా తాను రూ.30 కోట్లు చెల్లిస్తానని చెప్పాడు.

#### వైభవ్‌లో స్పెషల్ టాలెంట్ ఉంది: అరుణ్ ధుమాల్

ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కూడా వైభవ్‌పై ప్రశంసలు కురిపించారు. అతనిలో 'స్పెషల్ టాలెంట్' ఉందని.. ఈ కుర్రాడు మరింత రాటుదేలడానికి బీసీసీఐ, రాజస్థాన్ రాయల్స్ మార్గదర్శకత్వం అందిస్తాయని పేర్కొన్నారు. "వైభవ్ టెంపర్‌మెంట్ ఇలానే కొనసాగేందుకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని బీసీసీఐ, రాజస్థాన్ ఫ్రాంఛైజీ అందిస్తాయి. క్రీడల్లో కేవలం శారీరకంగానే కాదు మానసికంగానూ దృఢత్వం అవసరం. అతను రాబోయే మరెన్నో సంవత్సరాలపాటు టీమ్‌ఇండియా తరపున రాణించేలా చూడటంలో మా వంతు కృషిని మేం తప్పకకుండా చేస్తాం" అని అరుణ్ ధుమాల్ తెలిపారు.



## యార్కర్ మిస్ అయితే.. వైభవ్‌కు దొరికిపోయినట్లే: కమిన్స్

కీలకమైన పోరులో సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ధారాళంగా పరుగులు సమర్పించాడు. ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ దెబ్బకు తన నాలుగు ఓవర్ల కోటాలో ఏకంగా 64 పరుగులు ఇవ్వడం గమనార్హం. ఇటు బ్యాటింగ్‌లోనూ పెద్దగా ప్రభావం చూపించలేదు. అయితే, ఈ పిచ్‌పై 240ం లక్ష్యం ఛేదించడం పెద్ద కష్టమేం కాదని.. త్వరగా వికెట్లను కోల్పోవడమే తమ ఓటమికి ప్రధాన కారణమని వెల్లడించాడు. ఇక, వైభవ్‌ను ఎదుర్కొనేటప్పుడు తమ వద్ద ఎక్కువ ఆప్షన్లు ఉన్నట్లు అనిపించలేదని కమిన్స్ అంగీకరించాడు. "వైభవ్ చాలా అద్భుతంగా ఆడాడు. అతడు అలా ఆడుతుంటే మా వద్ద మరిన్ని ఆప్షన్లు లేవని అనిపించింది. పిచ్ చాలా బాగుంది. కానీ, మార్జిన్స్ కాస్త చిన్నవే. ఒకవేళ యార్కర్ వేయడం మిస్ అయితే.. వైభవ్ ఏమాత్రం ఉపేక్షించడు. చాలా మంచి గేమ్. మా జట్టు ఇప్పుడు కుర్రాళ్లతో అద్భుతంగా ఉంది. ప్రఫుల్, సకిబ్ బాగా ఆడారు. అయితే, యువ ప్లేయర్లలో చాలా మందికి ఎక్కువ అవకాశాలు రాలేదు. ప్లేఆఫ్స్‌కు చేరిన జట్లలో మాదే యంగెస్ట్ టీమ్ అనుకుంటా. మా కోచింగ్ గ్రూప్ బాగా పనిచేసింది. వారిందరిని నడిపించడం కెప్టెన్‌గా ఆనందంగా ఉంది" అని కమిన్స్ తెలిపాడు.

#### వికెట్లు పడకుండా ఉంటేనే..

"ఛేజింగ్ తీసుకున్నందుకు చింతించడం లేదు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలమే. కానీ, త్వరగా వికెట్లను కోల్పోవడంతో మాకు ఛేదన కష్టమైంది. స్కోరు బోర్డుపై 240ం లక్ష్యం ఉన్నప్పుడు కొన్ని విషయాలు మనకు అనుకూలంగా ఉండాలి. చివరి వరకూ మేం రన్‌రేట్‌ను బాగానే కొనసాగించినా.. వికెట్లను కోల్పోవడం దెబ్బతీసింది. మూడేళ్లలో మేం రెండు సార్లు ప్లేఆఫ్స్‌కు చేరుకున్నాం. మా కుర్రాళ్ల ప్రతిభ వల్లే ఇదంతా. ఈసారి కూడా టాప్-2లోకి వచ్చేందుకు ప్రయత్నించాం. కానీ, వీలుపడలేదు. జట్టులోని ప్రతి ఒక్కరూ మంచి ఆటతీరు ప్రదర్శించారు. దీని గురించి వారినేమీ అడగాలని అనుకోవడం లేదు" అని కమిన్స్ వెల్లడించాడు.

# వైభవ్‌ను ఆపితేనే టైటాన్స్‌కు ఛాన్స్

### నేడు రాజస్థాన్‌తో క్వాలిఫయర్-2



**ముల్లాన్‌పూర్ :** ఐపీఎల్ 2026లో ఆసక్తికర పోరుకు వేళైంది. శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్‌ను గుజరాత్ టైటాన్స్ ఢీకొంటుంది. తొలి రెండు ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ఏకపక్షమైన నేపథ్యంలో ఈ పోరు ఎలా సాగుతుందో చూడాలి. అందరి దృష్టి మాత్రం 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే. విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రకంపనలు సృష్టిస్తోన్న ఈ బాలుడు ఎలా ఆడతాడన్నది ఆసక్తికరం. బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తుందని భావిస్తున్న పిచ్‌పై వైభవ్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు.. ఆదివారం జరిగే ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొంటుంది. టోర్నీని ఘనంగా ఆరంభించి మధ్యలో తడబడ్డ రాజస్థాన్.. గత మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి జోరు మీదుంది. ముఖ్యంగా ఎలిమినేటర్‌లో బలమైన సన్‌రైజర్స్‌ను మట్టికరిపించడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని అమాంతం పెంచేదే. రాయల్స్ అతి పెద్ద బలం నిస్సందేహంగా వైభవే. భీకర ఫామ్‌లో ఉన్న ఈ కుర్రాడు ఎలాంటి బౌలింగ్ దళాన్నైనా హడలెత్తిస్తున్నాడు. గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై కేవలం 29 బంతుల్లో 12 సిక్సులతో 97 పరుగులు చేసి దాదాపు ఒంటి చేత్తో తన జట్టును గెలిపించాడు. బలమైన బౌలింగ్ విభాగం ఉన్నప్పటికీ వైభవ్‌ను నియంత్రించడం టైటాన్స్‌కు పెద్ద సవాలే. వైభవ్ ఇప్పటివరకు 15 మ్యాచ్‌ల్లో 45.33 సగటు, 242.85 స్ట్రైక్‌రేట్‌తో 680 పరుగులు చేశాడు. అతడు నిలబడ్డాడంటే రాయల్స్‌కు తిరుగుండదు. యశస్వి జైస్వాల్ (426), జురెల్ (508) కూడా రాణిస్తున్నారు. ఈ ముగ్గురితో రాయల్స్ టాప్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది. ఫెరీరా (279), రియాన్ పరాగ్ (298) కూడా లయలోనే ఉన్నారు. ఇక బంతితో ఆర్చర్ అదిరే ఫామ్ రాజస్థాన్‌లో ధీమాను పెంచుతోంది. ఇప్పటివరకు అతడు 9.17 ఎకానమీతో 24 వికెట్లు పడగొట్టి రాయల్స్ అత్యుత్తమ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ముఖ్యంగా చివరి లీగ్ మ్యాచ్, ఎలిమినేటర్‌లో అద్భుత బౌలింగ్‌తో రాజస్థాన్ విజయాల్లో కీలక పాత్ర పోషించి జోరు మీదున్నాడు. పేసర్లు బర్గర్ (13 వికెట్లు), బ్రిజేశ్ శర్మ (13).. స్పిన్నర్ యశ్‌రాజ్ పుంజా (9) ఆర్చర్‌కు మద్దతిస్తున్నారు. అయితే బ్యాటింగ్‌లో వైభవ్‌పై, బౌలింగ్‌లో ఆర్చర్‌పై అతిగా ఆధారపడడం రాజస్థాన్‌కు ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి. లీగ్ దశలో నిలకడైన ఆటతో టాప్-2లో నిలిచింది గుజరాత్ టైటాన్స్. చాలా ముందే ప్లేఆఫ్స్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. కానీ క్వాలిఫయర్-1లో పేలవ ప్రదర్శనతో ఆర్సీబీ చేతిలో చిత్తు కావడం ఆ జట్టుకు పెద్ద షాకే. బంతితో, బ్యాటుతో తేలిపోయిన ఆ జట్టు 92 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయినా టైటాన్స్ బలమైన జట్టే. రాజస్థాన్‌తో పోలిస్తే సమతూకంగా ఉంది. బ్యాటింగ్‌లో టాప్ ఆర్డర్ ఆ జట్టుకు పెద్ద బలం. సాయి సుదర్శన్ (652), శుభ్‌మన్ గిల్ (618), బట్లర్ (498) ఈ టోర్నీలో పరుగుల వరద పారించారు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. కానీ వీళ్లపై టైటాన్స్ అతిగా ఆధారపడుతోంది. ఈ త్రయం వైఫల్యం క్వాలిఫయర్-1లో టైటాన్స్‌ను దెబ్బతీసింది. ఈ కీలక సమరంలో వాళ్లు చెలరేగడం ఆ జట్టుకు చాలా ముఖ్యం. లేకపోతే మంచి స్కోరు సాధించడం కష్టమే. ఎందుకంటే లోతైన బ్యాటింగ్ లైనప్ ఆ జట్టుకు లేదు. మిడిల్ ఆర్డర్ బలహీనంగా ఉంది. మొత్తంగా చూస్తే బౌలింగే టైటాన్స్ ప్రధాన బలం అనడంలో సందేహం లేదు. గత మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ ఆ జట్టు బౌలింగ్‌లో ఎంతో నాణ్యత ఉంది. రబాడ 26 వికెట్లతో ఈ లీగ్‌లో అత్యుత్తమ బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో (భువనేశ్వర్‌తో కలిసి) ఉన్నాడు. మరో పేసర్ సిరాజ్ (17 వికెట్లు)తో కలిసి కొత్త బంతితో నిలకడగా వికెట్లు తీస్తున్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ కూడా 15 వికెట్లు పడగొట్టాడు. ఆల్‌రౌండర్ హోల్డర్ (7.63 ఎకానమీతో 15 వికెట్లు) కూడా రాణిస్తుండడం గుజరాత్‌కు సానుకూలాంశం. మరోవైపు రషీద్ ఖాన్ (19 వికెట్లు) మధ్య ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడి చేస్తున్నాడు. అయితే టైటాన్స్ బౌలింగ్‌లో ఎంత పదునున్నా.. వైభవ్‌ను నియంత్రించడానికి ఆ జట్టు బౌలర్లు ఎలాంటి వ్యూహాలతో వస్తారో చూడాలి.

## పరిస్థితులను అంచనా వేయకపోవడంతో భారీ మూల్యం

ఐపీఎల్ 2026 సీజన్‌లో లీగ్ దశ అంతా దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు.. ప్లేఆఫ్స్‌లో మాత్రం తీవ్ర నిరాశ కలిగించింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 47 పరుగుల తేడాతో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. సీజన్ మొత్తం దూకుడైన ఆటతో టైటిల్ ఫేవరెట్‌గా గుర్తింపు పొందిన ఆరెంజ్ ఆర్మీ.. కీలక సమయంలో తడబడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ముఖ్యంగా జట్టు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, బౌలింగ్ వైఫల్యం, టాప్ ఆర్డర్ కుప్పకూలడం ఈ ఓటమికి ప్రధాన కారణాలుగా కనిపించాయి. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ హై టెన్షన్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే పిచ్ పరిస్థితులను సరిగా అంచనా వేయకపోవడం జట్టుకు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై రాజస్థాన్ బ్యాటర్లు హైదరాబాద్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ప్రత్యేకంగా 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. మరోవైపు ధృవ్ జురెల్ అర్ధశతకంతో జట్టుకు బలమైన మద్దతు ఇచ్చాడు. ఈ ఇద్దరి దూకుడు కారణంగా రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. హైదరాబాద్ బౌలర్లు మ్యాచ్ మొత్తం లైన్ అండ్ లెంగ్త్ కోల్పోయి పరుగులు ధారాళంగా సమర్పించుకున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్ నాలుగు ఓవర్లలో వికెట్ తీయకుండానే 64 పరుగులు ఇచ్చాడు. సాకిబ్ హుస్సేన్ కూడా భారీగా పరుగులు సమర్పించాడు. ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసినప్పటికీ అతని ఎకానమీ జట్టుకు నష్టం కలిగించింది. కీలక సమయాల్లో బౌలర్లు ఒత్తిడి సృష్టించలేకపోవడంతో రాజస్థాన్ స్కోరు అదుపుతప్పింది. 244 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. రాజస్థాన్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలోనే హైదరాబాద్ టాప్ ఆర్డర్‌ను కుదేలు చేశాడు. అభిషేక్ శర్మ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరగా, ట్రావిస్ హెడ్ కూడా త్వరగానే అవుటయ్యాడు. ఇషాన్ కిషన్ కొంతసేపు పోరాడినా పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. పవర్‌ప్లే ముగిసే సరికి 57 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోవడంతో హైదరాబాద్ పూర్తిగా ఒత్తిడిలో పడిపోయింది.





## ఉద్యోగులకు టీఎస్ఎంసీ బంపరాఫర్

### 30 శాతానికి పైగా బోనస్

ఏఐ బూమ్‌తో సెమీ కండక్టర్ రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చిపడుతుండటంతో తైవాన్ సంస్థ టీఎస్ఎంసీ మార్కెట్ విలువ అమాంతం పెరిగింది. దాంతో ఈ కంపెనీ తమ ఉద్యోగులకు బంపరాఫర్ ప్రకటించింది. ప్రాఫిట్ షేరింగ్ బోనస్‌ను 30 శాతానికిపైగా పెంచుతున్నట్లు కంపెనీ ఛైర్మన్, సీఈఓ సి.సి.వీయ్ వెల్లడించారు. మే 29న ఆ బోనస్‌లు ఇవ్వనున్నారు. సీనియారిటీ, గ్రేడ్, ప్రదర్శన ఆధారంగా ఈ మొత్తంలో మార్పులు ఉంటాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి టీఎస్ఎంసీ ఆదాయంలో 30 శాతం వృద్ధిని నమోదు చేసింది. తైవాన్ సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ (టీఎస్ఎంసీ).. ఎన్విడియా, యాపిల్ వంటి దిగ్గజ సంస్థలకు అధునాతన ప్రాసెసర్లను సరఫరా చేస్తోంది. రెవెన్యూ, తయారీపరంగా ప్రపంచంలోనే నంబర్‌వన్ చిప్ తయారీ సంస్థ ఇది. మార్కెట్ విలువ ప్రకారం తొలిస్థానం ఎన్విడియాది. ఇటీవల తైవాన్ స్టాక్ మార్కెట్ భారత్ దలాల్ స్ట్రీట్‌ను దాటి ఐదో స్థానంలో నిలిచిని సంగతి తెలిసిందే. అందుకు ఈ సంస్థే ప్రధాన కారణం. కృత్రిమ మేధ విస్తరిస్తుండటంతో భవిష్యత్తులో తమ ఉత్పత్తులకు డిమాండ్ కొనసాగుతుందనే విశ్వాసమే.. లాభాల్లో మెరుగైన వాటాను ఉద్యోగులతో పంచుకోవడానికి కారణంగా కనిపిస్తోంది.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి బుల్లెట్ 650



ప్రముఖ మోటార్‌సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 650ని దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ధరను రూ.3,64,856 (ఎక్స్‌షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. కెనాన్ బ్లాక్, బ్యాటిల్‌షిప్ బ్లూ రంగుల్లో లభిస్తుంది. ఇప్పటికే 650 సీసీ సెగ్మెంట్‌లో మెటోర్ 650, షాట్‌గన్ 650, క్లాసిక్ 650, ఇంటర్‌సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650 పేరుతో వివిధ మోడళ్లను రాయల్ ఎన్‌ఫీల్డ్ విక్రయిస్తోంది. తాజాగా బుల్లెట్ 650 ఆ జాబితాలో చేరింది. బుల్లెట్ 650 చూడ్డానికి బుల్లెట్ 350ని పోలి ఉంటుంది. ఇందులో ఐకానిక్ రౌండ్ హెడ్‌ల్యాంప్, టైగర్ ఐ లైట్స్, టియర్ డ్రాప్ ఆకారంలో ఉండే ట్యాంక్ ఉన్నాయి. సింగిల్‌పీస్ సీట్ ఇచ్చారు. 647.95 సీసీ ఎయిర్, ఆయిల్ కూల్డ్ ప్యారలల్ ట్విన్ ఇంజిన్ ఉంది. ఇది 46.4 బీహెచ్‌పీ పవర్‌ను, 52.3 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్క్, వెనుకవైపు ట్విన్ షాక్ అబ్జార్బర్స్ ఉన్నాయి. ముందువైపు 19 అంగుళాలు, వెనుక వైపు 18 అంగుళాల స్పోక్ వీల్స్ ఇచ్చారు. డ్యూయల్ ఛానెల్ ఏబీఎస్‌తో కూడిన 320 ఎంఎం ఫ్రంట్, 300 ఎంఎం రియర్ డిస్క్‌బ్రేక్ సెటప్ ఉంది. సెమీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంటల్ క్లస్టర్, చిన్న డిజిటల్ డిస్‌ప్లే, గేర్ పొజిషన్ ఇండికేటర్, ఫ్యూయల్ గేజ్, ట్రిప్ మీటర్, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, ట్రిప్ నావిగేషన్ పాడ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.





# సందీప్ సినిమాల్లో హీరోయిన్లది భావోద్వేగ పాత్ర

**స్పిరిట్‌లోనూ అదే కనిపిస్తుందనన్న దర్శకుడు హేమంత్**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా ప్రముఖ దర్శకుడు హేమంత్ మధుకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరోయిన్ పాత్రల గురించి మాట్లాడిన హేమంత్ మధుకర్.. ఆయన సినిమాల్లో కనిపించే రొమాంటిక్ సన్నివేశాలను చూసి హీరోయిన్లకు కేవలం గ్లామర్ పాత్రలే ఉంటాయని అనుకోవడం తప్పని అన్నారు. సందీప్ తన కథల్లో మహిళా పాత్రలను చాలా బలంగా, భావోద్వేగాలకు దగ్గరగా రాస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన 'అర్జున్ రెడ్డి'లో శాలినీ పాండే పోషించిన ప్రీతి పాత్రను, అలాగే 'యానిమల్'లో రష్మిక మందన్న చేసిన గీతాంజలి పాత్రను ఉదాహరణగా చెప్పారు. ఆ పాత్రలు కేవలం హీరోకు జోడీగా మాత్రమే కాకుండా కథలో కీలకమైన భావోద్వేగ బలాన్ని ఇచ్చాయని అన్నారు. త్రిప్తి దిమ్రి ఎంపికపై కూడా హేమంత్ స్పందించారు. నటీనటుల మధ్య పోలికలు పెట్టడం సరికాదని, ప్రతి పాత్రకు తగిన నటుడిని లేదా నటిని దర్శకుడు ఎంపిక చేస్తాడని చెప్పారు. 'స్పిరిట్'లోని పాత్రకు త్రిప్తి దిమ్రి పూర్తిగా సూట్ అవుతుందని భావించి సందీప్ ఆమెను ఎంపిక చేశారని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమాలో త్రిప్తి నటన ప్రేక్షకుల అంచనాలను మించేలా ఉంటుందని హేమంత్ మధుకర్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే 'యానిమల్' సినిమాతో త్రిప్తి దిమ్రికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'స్పిరిట్'లో నటించడం

ఆమె కెరీర్‌లో మరో కీలక మలుపుగా మారనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక 'స్పిరిట్' సినిమా విషయానికి వస్తే.. ఇది పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సందీప్ రెడ్డి వంగా స్టైల్‌లో యాక్షన్, ఎమోషన్, ఇంటెన్స్ డ్రామాతో ఈ సినిమా రూపొందనుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం.

# సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా

**మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్**



24 ఏళ్ల వయసులో పెద్ద కుమార్తె రెనీని దత్తత తీసుకున్నప్పుడు ఎదుర్కొన్న విమర్శలను, ఇబ్బందులను బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ తాజాగా గుర్తుచేసుకుంది. ఒక సింగిల్ మదర్‌గా తల్లి కావాలనే తన నిర్ణయం వల్ల కెరీర్ ముగిసిపోతుందని అందరూ భావించారని, చివరికి తన మేనేజర్ కూడా తనను వదిలేసి వెళ్లిపోయాడని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుస్మితా సేన్ మాట్లాడుతూ.. 'నేను రెనీని దత్తత తీసుకున్నప్పుడు నా మేనేజర్ నన్ను వదిలి పారిపోయాడు. 'నీకు కెరీర్ పట్ల సీరియస్ నెస్ లేదు.. 24 ఏళ్లకే తల్లి అయిన వ్యక్తికి నేను మేనేజర్‌గా ఉండలేను' అని చెప్పాడు. అంతేకాదు, ఇకపై నాకు హీరోయిన్‌గా అవకాశాలు రావని, కేవలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే మిగిలిపోతానని చాలామంది హెచ్చరించారు అని సుస్మితా చెప్పుకొచ్చింది. అయితే తనకు పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించనప్పటికీ, మాతృత్వమే తనను మరింత బలోపేతం చేసిందని సుస్మితా చెప్పారు. కూతురు వచ్చిన తర్వాతే నా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ సినిమాలు ఇచ్చాను. రెనీని దత్తత తీసుకున్న తర్వాత 'ఆంఖే', 'మై హూ నా', 'మైనే ప్యార్ క్యూ కియా' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించాను. ఇటీవలి కాలంలో 'ఆర్య' వెబ్ సిరీస్, 'తాలి' బయోపిక్‌లతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన నటనతో అలరించాను అంటూ సుస్మితా చెప్పుకొచ్చింది. ఇక సుస్మితా సేన్ జీవితంలో మాతృత్వానికి ఎప్పుడూ మొదటి స్థానమే ఉంటుంది. 2010లో ఆమె 'అలీషా' అనే మరో అమ్మాయిని కూడా దత్తత తీసుకున్నారు. వీరిద్దరితో కలిసి తనదైన ఒక అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. సుస్మితా పెద్ద కుమార్తె రెనీ కూడా ప్రస్తుతం యాక్టింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. భయం లేకుండా, ఒదిగి ఉండటాన్ని తన తల్లి నుంచే నేర్చుకున్నానని రెనీ పలు సందర్భాల్లో చెప్పారు. 1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన సుస్మితా సేన్, ఆ తర్వాత తన వ్యక్తిగత నిర్ణయాలపై వచ్చిన విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా, అనుకున్నది సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.



# కరుప్పు..మొదటి హీరో విజయే



కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రాజకీయాల్లోకి వెళ్లేముందు ఆయన చివరి చిత్రంగా 'కరుప్పు' సినిమాను చేయాల్సిందని.. కానీ కొన్ని కారణాల వల్ల ఆయన ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవడంతో, ఈ అవకాశం హీరో సూర్యను వరించిందని దర్శకుడు ఆర్జే బాలాజీ తెలిపాడు. విజయ్ రాజకీయాల్లోకి వచ్చే ముందు ఎలాంటి సినిమా చేయాలనే దానిపై తాము రెండు మూడు సార్లు సమావేశమై చర్చించామని బాలాజీ చెప్పారు. అయితే విజయ్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నా, ఆయన చెప్పిన కారణాలు సమంజసంగానే ఉన్నాయని, ఆయన నిర్ణయాన్ని తాను గౌరవించానని తెలిపారు. అంతేకాదు, కథా చర్చల సమయంలో విజయ్ అడిగిన సరైన ప్రశ్నలే స్క్రిప్ట్‌ను మరింత మెరుగు పరచడానికి సహాయపడ్డాయని, అందుకే సినిమా ప్రారంభ క్రెడిట్స్‌లో విజయ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపానని బాలాజీ పేర్కొన్నారు. ఆ తర్వాత నిర్మాతల కోరిక మేరకు ఈ కథను సూర్యకు వినిపించగా, ఆయనకు బాగా నచ్చి కొన్ని మార్పులు సూచించారు. అలా సూర్య హీరోగా 'కరుప్పు' సినిమా పట్టాలెక్కింది. తమిళ గ్రామదేవుడు 'కరుప్పసామి'.. అవినీతిపై పోరాడేందుకు ఒక లాయర్ అవతారంలోకి మారే ఫాంటసీ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కింది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం మే 15, 2026న థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. సినిమా చూసిన తర్వాత ముఖ్యమంత్రి విజయ్ స్వయంగా

# చిన్న నిర్మాతలను పట్టించుకోవడం లేదు



నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు టాలీవుడ్‌లో ఇటీవల నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య కొనసాగుతున్న 'పర్సంటేజ్ విధానం' వివాదం పెద్ద చర్చగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు స్టార్ నిర్మాతలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాజమండ్రిలో కలవడం ఇండస్ట్రీలో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ భేటీపై ఇప్పుడు నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ, ఫైన్ స్క్రీన్స్ సాహు గారపాటి, వృద్ధి సినిమాస్ వెంకట్ సతీశ్ కిలారు, ఎస్‌ఎల్వీ సినిమాస్ చెరుకూరి సుధాకర్ తదితర ప్రముఖ నిర్మాతలు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లలో 'పర్సంటేజ్ విధానం' అంశంపై చర్చించినట్లు సమాచారం.అయితే ఈ భేటీలో చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలకు ప్రాతినిధ్యం లభించలేదని నిర్మాత ధీరజ్ మొగిలినేని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన 'సమ్మర్ హాలిడేస్' సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ విషయంపై స్పందించారు.'మాకు కూడా చాలా సమస్యలు ఉన్నాయి. రూ.100 కోట్లకు పైగా బడ్జెట్‌తో సినిమాలు తీసే పెద్ద నిర్మాతల సమస్యలు వేరు. చిన్న, మీడియం రేంజ్ సినిమాలు నిర్మించే నిర్మాతల సమస్యలు మరోలా ఉంటాయి. పవన్ కళ్యాణ్ గారిని కలిసేందుకు వెళ్లినప్పుడు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మమ్మల్ని ఎవర్నీ పిలవలేదు. కేవలం వాళ్లే వెళ్లారు' అంటూ ధీరజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన అభిప్రాయాన్ని వివరించేందుకు ఆయన ఆసక్తికర ఉదాహరణ కూడా చెప్పారు. 'జూబ్లీహిల్స్‌లో 1000 గజాల ప్లాట్‌లో రూ.10 కోట్లతో ఇల్లు కట్టుకునేవారి సమస్యలు ఒకలా ఉంటాయి. మణికొండలో 250 గజాల ప్లాట్‌లో ఇల్లు కట్టుకునేవాడి సమస్యలు మరోలా ఉంటాయి. ఇద్దరూ ఇళ్లే కడుతున్నారు కానీ పరిస్థితులు, అవసరాలు వేరు. అలానే పెద్ద సినిమాలు తీసేవారి సమస్యలు వేరు.. చిన్న నిర్మాతల సమస్యలు వేరు' అని వ్యాఖ్యానించారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న పర్సంటేజ్ వివాదంలో చిన్న నిర్మాతల ఇబ్బందులను ఎవరూ సరిగా అర్థం చేసుకోవడం లేదని ధీరజ్ అన్నారు. త్వరలోనే చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలంతా కలిసి పవన్ కళ్యాణ్‌ను కలసి తమ సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పైరసీ సమస్యపై కూడా ఆయన స్పందించారు. సినీ పరిశ్రమకు పైరసీ పెద్ద ముప్పుగా మారిందని, దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా మాట్లాడేందుకు పవన్ కళ్యాణ్ సహకారం తీసుకుంటామని వెల్లడించారు.




# నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన లేటెస్ట్ హీస్ట్ థ్రిల్లర్ మూవీ 'కర' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయింది. మంచి అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్‌లో డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకుంటుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. అలాగే ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో కూడా స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో ఈ సినిమాను వీక్షించే అవకాశం దక్కింది.

'కర' సినిమాలో ధనుష్ తనదైన స్టైల్‌లో ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. హీస్ట్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో సస్పెన్స్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌ను మిళితం చేస్తూ దర్శకుడు విఘ్నేష్ రాజా కథను రూపొందించారు. అయితే కథనం నెమ్మదిగా సాగడం, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను పూర్తిగా ఎంగేజ్ చేయలేకపోవడం వంటి కారణాలతో థియేటర్లలో ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ చిత్రంలో 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటించింది. ధనుష్‌తో ఆమె కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ప్రముఖ నటులు సూరజ్ వెంజరామూడు, కేఎస్ రవికుమార్, జయరామ్ కీలక పాత్రల్లో కనిపించారు. వీరి నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. ముఖ్యంగా థ్రిల్లింగ్ సన్నివేశాల్లో ఆయన సంగీతం సినిమాకు మరింత ఉత్కంఠను తీసుకువచ్చింది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.